జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ | బుధవారం 11 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 48 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# హోటల్.. హడల్!

- ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో..
- గృహావసరాలకు, అత్యవసర సేవలు అందించే ఆస్పత్రులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- దీంతో వాణిజ్య సిలిండర్ల సరఫరా నిలిపివేసిన గ్యాస్ ఏజెన్సీలు
- రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి ప్రధాన నగరాల్లోని హోటళ్లపై ఎఫెక్ట్!
- చిన్న, మధ్యతరగతి రెస్టారెంట్లు, మెస్‌లు, టిఫిన్ సెంటర్లపైనా ప్రభావం పడే అవకాశం
- ఇప్పటికే ముంబై, బెంగళూరులో 20 శాతం వరకు మూతపడ్డ హోటళ్లు!
- గృహావసరాలపై ఆందోళన వద్దు.. సిలిండర్ల నిల్వలు పుష్కలంగా ఉన్నాయంటున్న అధికారులు



## పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం భారతీయులపై పడనీయవద్దు

- మంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం
- ఇరాన్ ఎం అమెరికా, ఇజ్రాయెల్ వార్ ఎఫెక్ట్
- భారీగా పెరుగుతున్న పెట్రోలియం ఉత్పత్తులు ధరలు
- వాటి ప్రభావం భారతీయులపై పడకుండా చూడాలని మంత్రులకు ప్రధాని మోదీ ఆదేశం



## ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

ప్రజలెవరూ ఆందోళనకు గురికావొద్దు: మంత్రి నాదెండ్ల

ఎల్?పీజీ గ్యాస్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల

గృహ, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని వెల్లడి

గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం

**అమరావతి**

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వంట గ్యాస్ సరఫరాపై ఉన్నతాధికారులతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని ప్రజలెవరూ దీనిపై అనవసరమైన ఆందోళనకి గురి కావొద్దని మంత్రి నాదెండ్ల విజ్ఞప్తి చేశారు. గృహ అవసరాలకు, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రస్తుతానికి ఇబ్బంది ఏమీ లేదని తెలిపారు. కీలకమైన ఈ సమయంలో ఎల్పీజీ గ్యాస్ అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా జిల్లాలవారీగా చర్యలు తీసుకోవాలనీ ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రానికి - మిగతా3లో

### తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా

# అమరావతి అభివృద్ధి



సీఎం చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం

రాజధానిలోని వివిధ సంస్థలకు జరపాల్సిన భూ కేటాయింపులు, మౌలిక వసతులపై ప్రధానంగా చర్చ,

తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి రూ. 119 కోట్లు

**అమరావతి**

తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటుతూ భావితరాలకు అందించేలా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులను చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. క్రీడలు, పర్యాటకానికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు ఉండాలని తేల్చి చెప్పారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చే సంస్థలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. - మిగతా3లో



## 'ప్రభుత్వం ముందు తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్'

- 'రేయింబవళ్లు నెహ్రూను విమర్శించేవారు నేడు ఆయనను ప్రశంసిస్తున్నారు': రిజిజుపై ప్రియాంక ఫైర్
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం
- రేయింబవళ్లు నెహ్రూను విమర్శించినవారు ఇప్పుడు ఆయన్ను ప్రశంసిస్తున్నారని ఎద్దేవా

# అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి



మూడు ప్రధాన ఎకనమిక్ రీజియన్ల ఏర్పాటుపై దృష్టి

2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాకారం చేయడమే లక్ష్యం

తాజాగా మరో రెండు ఎకనమిక్ రీజియన్లు ఏర్పాటు సహా వాటికి సీఈఓలను నియమించిన ప్రభుత్వం

అమరావతితో, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు

**అమరావతి**

'స్వర్ణాంధ్ర 2047' ప్రణాళిక అనేది 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి సాధించిన, సుసంపన్నమైన స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా స్థాపించడమే లక్ష్యంగా రూపొందించిన ఒక దీర్ఘకాలిక అభివృద్ధి స్ట్రాటజీ. ఈ ప్రణాళిక కింద రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కలిగించే విధంగా మూడు ప్రధాన ఎకనమిక్ రీజియన్లను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అయితే ఇప్పటికే విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌గా ప్రకటించిన రాష్ట్రం మరో రెండు రీజియన్లను ప్రకటించి వాటికి సీఈవోలను కూడా నియమించింది. విశాఖపట్నం మొదటి రీజియన్: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ్మిళత అభివృద్ధి లక్ష్యంతోనే ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో ఎకనమిక్ రీజియన్లూ ఏర్పాటు చేసింది. విజన్ స్వర్ణాంధ్ర-2027 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని 3 ప్రాంతాలను గ్లోబల్ ఎకనమిక్ హబ్?లుగా తీర్చిదిద్దనుంది. అయితే ఇప్పటికే విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌ను నీతి ఆయోగ్ - మిగతా3లో




## బంగాల్‌లో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరునూ తొలగించం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం
- ఓటర్ల జాబితాలో తప్పు లేకుండా చూడటమే ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమన్న జ్ఞానేష్ కుమార్
- రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా:
- ఇలా చేస్తే ఎన్నికల కమిషన్ సహించదు

### 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు

# ప్రత్యేక అధికారుల నియామకం

ఏపీలో మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులు

11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ

ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్న కలెక్టర్లు




**అమరావతి**

రాష్ట్రంలో 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారు. నేటి నుంచి 6 నెలల పాటు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారుల పాలన ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ పాలన అమల్లో ఉన్న కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కు మరో 6 నెలలు పొడిగించింది. కాకినాడకు ఈనెల 16 నుంచి పొడిగింపు వర్తిస్తుంది. ప్రత్యేక అధికారుల - మిగతా3లో

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మాజీ ఎంపీటీసీ నిడదవోలు సూర్యనారాయణ చౌదరి



**ఎటపాక, మార్చి 10 (ప్రజాజ్యోతి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ చైర్మన్ మారుమూల ముంపు మండలాల్లో పర్యటించడం హర్షణీయమని విస్సాపురం మాజీ ఎంపీటీసీ నిడదవోలు సూర్యనారాయణ చౌదరి పేర్కొన్నారు. సోమవారం చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, మరియు ఎటపాక మండలాల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ చోళ బొజ్జిరెడ్డి, కమిషన్ మెంబర్ గొర్లె సునీతలను ఆయన భద్రాచలంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు, సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముంపు ప్రాంతాల్లోని షెడ్యూల్ కులాల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ స్పందిస్తూ.. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు సూర్యనారాయణ చౌదరితో పాటు కరి సత్యనారాయణ, బొల్లా ప్రసాద్, మోదుగు పెరమయ్య, ఏసుపాక వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప KGBV పాఠశాలలో సైబర్ భద్రత, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 10) :**అనంతపురం జిల్లా బెలుగుప్పలో ఎస్ఐ శివ తన పోలీస్ సిబ్బందితో కలిసి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (ఖ+దీఎ) లో విద్యార్థినులు మరియు సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులలో మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాల దుష్పరిణామాలు మరియు సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలో విద్యార్థినులకు వివరించారు. సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. అలాగే... బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, అలాంటి ఘటనలు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ శివ సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## డా. ప్రణీత్ ఆధ్వర్యంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు

2. వద్దిరాల పీహెచ్సీలో ప్రతి నెల 9న ప్రత్యేక శిబిరం
3. గర్భిణీలకు పరీక్షలు, ఆరోగ్య సూచనలు !
4. శిబిరానికి వచ్చిన గర్భిణీలకు భోజన సదుపాయం
5. తల్లి- శిశు ఆరోగ్యంపై వైద్యుల అవగాహన కార్యక్రమం




**మార్చి 10 ప్రజా జ్యోతి న్యూస్ (మైలవరం ) :** మైలవరం మండలంలోని వద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్య అధికారి డా. ప్రణీత్ ఆధ్వర్యంలో నిర్వహించి గర్భిణీ స్త్రీలకు వివిధ వైద్య పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా గర్భిణీలకు రక్తపోటు, హిమోగ్లోబిన్, బరువు వంటి పరీక్షలు చేసి తల్లి-శిశు ఆరోగ్యంపై వైద్యులు అవగాహన కల్పించారు. అవసరమైన మందులు అందజేసి పోషకాహారం తీసుకోవడం, ఆరోగ్య సంరక్షణపై సూచనలు ఇచ్చారు.అలాగే శిబిరానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆసుపత్రి వద్దే భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని సేవలు అందించారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు సూచించారు.

# గిరిజన ఆచారాలే మన జాతికి మూలస్తంభాలు

### బొజ్జిగుప్పలో ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జిరెడ్డి పర్యటన

### సమ్మక్క--సారక్క, నాగులమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు





**ఎటపాక, మార్చి 10 (ప్రజాజ్యోతి):**ఆదివాసీల మూలాలను, సాంప్రదాయాలను మరియు విశిష్ట సంస్కృతిని ఎన్నటికీ మరువరాదని, గిరిజన ఆచారాలే గిరిజన జాతికి అసలైన మూలస్తంభాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎటపాక మండలంలోని బొజ్జిగుప్ప గ్రామాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత కూడా పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న సమ్మక్క--సారక్క, నాగులమ్మ తల్లి జాతరకు విచ్చేసిన వారు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సొళ్ళ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి మేమున్నాం, గిరిజన ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా లేదా ప్రభుత్వ అధికారులు పనులు చేయడంలో నిర్లక్ష్యం వహించినా వెంటనే ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు."గిరిజనుల హక్కుల రక్షణే మా ప్రథమ కర్తవ్యం. ఏ చిన్న సమస్య ఉన్నా కమిషన్ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి కఠిన చర్యలు తీసుకుంటాం," అని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గిరిజన యువత తమ సంప్రదాయాలను, పండుగలను గౌరవిస్తూనే చదువులోనూ, సమాజంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ గ్రామానికి ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు విచ్చేయడం పట్ల బొజ్జిగుప్ప గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉకే భద్రయ్య, తుర్రం కాటయ్య, తెల్లం బాబురావు, నాయకులు మూడే సతీష్ కుమార్ నాయక్, తుర్రం సూర్యం, కోడి శ్రావణ్, ఉకే రవి, సీసం వెంకటేష్, సభ్యులు కణితి సూరిబాబు, తుర్రం విజయ్, తుర్రం అజయ్, కాక శివాజీ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో గిరిజన మహిళలు, యువకులు, గ్రామస్తులు హాజరై పర్యటనను విజయవంతం చేశారు.

## మాకు రోడ్లు ఎయ్యండి మహాప్రభో







**మార్చి :11ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ రామనవలస గ్రామం భారత ఆదివాసి పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇన్చార్జి మద్దేటి అంజిరెడ్డి మాట్లాడుతూ రామన్న వలస తొర్రూరు గ్రామాల ప్రజలతో తారు రోడ్డు గురించి మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మీటింగ్లో గ్రామ పెద్ద అయినా చెదల. కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాకు ఎప్పటినుంచో తారు రోడ్డు లేని పరిస్థితి ఏర్పడింది. దీనివలన మేము రవాణా సౌకర్యాలు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నాము అన్నారు. భారత ఆదివాసి పార్టీ పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గ ఇన్చార్జి మద్దేటి. అంజిరెడ్డి మాట్లాడుతూ సున్నంపాడు నుంచి తొర్రూరు వరకు తారు రోడ్డు గత ప్రభుత్వం హయాములో మంజూరు అవడం జరిగింది అని, కానీ ఫారెస్ట్ అధికారులు రోడ్డు వేయకుండా ఇక్కడ ఉన్న గ్రామ ప్రజలందరూ అలాగే పక్క గ్రామాల ప్రజలు అందరూ అభివృద్ధి చెందుతారని, కానీ మా గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది నిత్యవసర సరుకులు, ఎమర్జెన్సీ టైంలో హాస్పటల్ కి వెళ్లడానికి ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే రోడ్డును నిర్మించాలని భారత ఆదివాసి పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేసిన ఫారెస్ట్ వాళ్లు అనుమతి ఇవ్వకపోవడంతో రోడ్డు పనులు ముందుకు సాగటం లేదు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## పాటి చలపతిరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత

### మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి



**ఎటపాక, మార్చి 10 (ప్రజాజ్యోతి):**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాటి చలపతిరావు కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబల్ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత సోమవారం సాయంత్రం పరామర్శించారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామానికి చెందిన చలపతిరావు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న గొర్లె సునీత బాధిత కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చలపతిరావు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గొర్లె సునీతతో పాటు ఎటపాక మండల తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చలపతిరావు కుటుంబానికి తమ వంతు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## మీకు తెలిసిన ఎవరైనా క్యాన్సర్‌తో బాధపడుతూ, చికిత్సతో అలసిపోయి ఉంటే, దయచేసి అందరినీ అభ్యర్థించండి.



**మార్చి 11: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :**దయచేసి వేడి కొబ్బరి నీళ్లు తాగండి
డాక్టర్ రాజేంద్ర ఎ., టాటా మెమోరియల్ హాస్పిటల్. ఈ వార్తాలేఖను పొందిన ప్రతి ఒక్కరూ పది కాపీలు ఇతరులకు పంపగలిగితే, కనీసం ఒక ప్రాణం కాపాడబడుతుంది.
వేడి కొబ్బరి నీళ్లు క్యాన్సర్ నుండి మిమ్మల్ని జీవితాంతం కాపాడుతుందివేడి కొబ్బరికాయ క్యాన్సర్ కణాలను మాత్రమే చంపుతుంది!ఒక కప్పులో 2 నుండి 3 సన్నని కొబ్బరి ముక్కలను కోసి, వేడి నీటిని జోడించండి, అది "ఆల్కలీన్ నీరు"గా మారుతుంది, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ త్రాగడానికి మంచిది.వేడి కొబ్బరి నీరు క్యాన్సర్ నిరోధక పదార్థాలను విడుదల చేస్తుంది, క్యాన్సర్‌కు సమర్థవంతమైన చికిత్స కోసం వైద్య రంగంలో తాజా పురోగతి. వేడి కొబ్బరి రసం అల్సర్లు మరియు కణితులపై ప్రభావం చూపుతుంది. ఇది అన్ని రకాల క్యాన్సర్‌లను నివారిస్తుందని నిరూపించబడింది.కొబ్బరి నీటితో ఈ రకమైన చికిత్స ప్రాణాంతక కణాలను మాత్రమే నాశనం చేస్తుంది, ఇది ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయదు.అదనంగా, కొబ్బరి రసంలోని అమైనో ఆమ్లాలు మరియు కొబ్బరి పాలీఫెనాల్స్ అధిక రక్తపోటును నియంత్రిస్తాయి, లోతైన సిర త్రంబోసిస్‌ను సమర్థవంతంగా నివారిస్తాయి, రక్త ప్రసరణను నియంత్రిస్తాయి మరియు రక్తం గడ్డకట్టడాన్ని తగ్గిస్తాయి.చదివిన తర్వాత, ఇతరులకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి, ప్రేమను వ్యాప్తి చేయండి! లిమీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి.

# కందులు అమ్మిన రైతులను కాపాడండి

### గుంతకల్లు రైతు సంఘం




**గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి):** కందులు అమ్మిన రైతులను కాపాడండి అంటూ గుంతకల్లు రైతు సంఘం మండల కార్యదర్శి ఉమ్మర్ బాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఉమ్మర్ భాష నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ నందు కందు ల రేట్ల కంటే, బజార్ లో ధర లు తక్కువ ఉండటం వలన చాలామంది రైతులు ప్రభుత్వా నికి కందులు అమ్మడం జరిగిందని,జనవరి 20వ తేదిన గుంతకల్లు మార్కెట్ యార్డ్ లో దాదాపుగా 118 మంది రైతులు కందులు కింటాలు 8 వేల రూపాయలతో అమ్మడం జరిగింది.ఆనాడు బజార్ రేటు కింటల్ 7 వేల చిల్లర ఉంది.అందుకు మండ లంలోని 118 మంది రైతులు మార్కెట్ యాడ్ నందు అమ్ము కోవడం జరిగింది.అమ్మిన వార నికే బజార్ లో 11 వేల రూపా యలు ధర పలికింది.రైతుల పరిస్తితి ఉట్టికి, స్వర్గానికి మధ్యలో ఉన్నట్టు ఐనది.118 మంది రైతులకు కందులు డబ్బులు పడలేదు. అదేవిధం గా జనవరి 11వ తారీఖున కందులు అమ్మిన రైతులకు ప్రభుత్వము ఫిబ్రవరి 18 వ తారీఖున డబ్బులు చెల్లిం చింది. జనవరి 20వ తారీకున ప్రభుత్వానికి కందుల అమ్మిన రైతులకు నేటికీ డబ్బులు ప్రభు త్వం చెల్లించలేదు ఈ విషయ ము కందులు కొన్న వ్యక్తి దగ్గర రైతులపై మొరపెట్టుకుంటే రాపుడ్(రాష్ట్ర ప్రభుత్వం) గుంతకల్లు లో జరుగుతుంది. వేరే ప్రాంతంలో కేంద్రానికి సంబంధించిన నా ఫుడ్ వ్యాపారం చేశారు. అక్కడ కేంద్ర ప్రభుత్వము ఎటువంటి నిబంధనలు పెట్టుకోకుండా కందులు అమ్మిన రైతులకు డబ్బులు చెల్లింపులు వెంటనే జరిగినది. అదే విధంగా రాపు డ్ గుంతకల్లు మార్కెట్లో అమ్మి న రైతులు అనేక రూల్ పెట్టి రైతులని ఇబ్బంది పెడుతున్నా రు.ఇదే విషయమే జిల్లా అధి కారిని అడగగా కచ్చితంగా సోమవారం రోజు పడుతుం దని ఫోను ద్వారా రైతులకు సమాచారం అందించడం జరిగింది. మరి మంగళవారం ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా ఈ వారం లో పడవచ్చు అని రైతుల సమాధానం చెపినారు. రైతుల జీవి తాలతో అధికారులు చెలగాటమాడు తున్నారు. రైతులు కష్టపడి ఎండనక, వాననక లకు లెక్కచేయకుండా అప్పు లు తీసుకుని వచ్చి పంటలు పండించి, పంటలు చేతికొచ్చిన వెం టనే ప్రభుత్వం ఎక్కువ ధర చెల్లిస్తుందని ఆశపడే అమ్మితే, నెలలు గడిచిన డబ్బులు రాలేదు వడ్డీకి ఇచ్చిన వారు రైతులని ఇబ్బంది పెడుతు న్నారు.అని గుంతకల్లు మండ ల రైతు సంఘం కార్యదర్శి ఉమర్ భాష ఆవేదనని వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరిం చకపోతే కందులు అమ్మిన రైతులని కలుపుకొని నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# ఏప్రిల్ 2 తర్వాత పరిపాలన స్తంబింపజేస్తాం..!

-- ప్రజల జీవితాల్లో ఆర్డీటీ అనేది ఒక భాగం
-- ప్రభుత్వాలకే స్ఫూర్తినిచ్చేలా ఆర్డీటీ సేవలు
-- పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోగా ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలి
-- లేనిపక్షంలో కలిసొచ్చే పార్టీలు, ప్రజాసంఘాలతో కలెక్టరేట్ దిగ్బంధం
-- వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత హెచ్చరిక
-- కుందుర్పిలో రంగయ్య ఆధ్వర్యంలో లక్ష పోస్టు కార్డుల ఉద్యమం





**(కుందుర్పి, ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 10):** ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయని పక్షంలో పరిపాలన స్తంభింపజేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. ఏప్రిల్ 2వ తేదీ వరకు పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని, అప్పటిలోగా ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం కుందుర్పిలో లక్ష పోస్టుకార్డుల ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, విశ్వేశ్వర్ రెడ్డి, జెడ్పి చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, నియోజకవర్గ పరిశీలకులు మహేంద్రరెడ్డి, నాయకులు ఉమామహేశ్వరనాయుడు, తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ తొలుత అనంతపురం జిల్లాకు వచ్చినప్పుడు 'గో బ్యాక్ ఆర్డీటీ' అంటూ కొందరు వ్యతిరేకించారని, అప్పట్లో తన తండ్రి అనంత వెంకటరెడ్డి ఆర్డీటీకి అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఈ రోజు ఆర్డీటీపై మతం ముద్ర వేసి దేశంలోనే లేకుండా చేయాలన్న కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆర్డీటీ సంస్థ అహర్నిశలు కృషి చేసిందన్నారు. దళిత, గిరిజనులకు విద్యను చేరువ చేసిందని తెలిపారు. భూగర్భ జలాలు పెంపొందించడం కోసం తొలుత చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టింది ఆర్డీటీ సంస్థేనని తెలియజేశారు. ప్రభుత్వాలకు స్ఫూర్తినిచ్చేలా ఆర్డీటీ పని చేసిందని తెలిపారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కోసం జిల్లాలో ఉద్యమాలు జరిగితే వాటిని కట్టడి చేసే ప్రయత్నాలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవత్వంతో పనిచేస్తున్న సంస్థకు అందరూ అండగా ఉండాలని, ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని, ఏప్రిల్ 2వ తేదీలోగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పరిపాలన స్తంబింపజేస్తామని.. ప్రజలు, కలిసొచ్చే పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి కలెక్టరేట్‌ను దిగ్బందిస్తామని స్పష్టం చేశారు. ఆర్డీటీ విషయంలో ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చివరకు గ్రామాల్లో అడుగుపెట్టలేని పరిస్థితిని తెచ్చుకోవద్దని తెలిపారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం గతంలోనే బైక్ ర్యాలీ, పాదయాత్రలు చేశామని.. ఇప్పుడు ప్రధాని మోదీకి లక్ష పోస్టుకార్డులు పంపుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. మన జీవితాల్లో ఆర్డీటీ ఒక భాగమని, అలాంటి సంస్థను అందరూ కలిసికట్టుగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# బి యస్ పి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు



**గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ (బీ.ఎస్.పి) ఆధ్వర్యంలో ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతార క్రాంతి జ్యోతి, చదువుల తల్లి సావిత్రీ బాయి ఫులే 129 వ వర్ధంతి సందర్భంగా బి.ఎస్.పి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష్ణ అధ్యక్షతన జరుపుకున్నారు. ముందుగా సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి నాయకు లు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బి. యస్. పి జిల్లా ఇంచార్జ్ బైనేని శ్రీనివాస రాజు మాట్లాడుతూ ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రీ బాయి పూలే ఒకరని, ఆమె దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయిని అని బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతు లు విద్య,సాంఘిక దురాచా రాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు సావిత్రీ బాయిని కదిలించాయని అన్నారు. మహారాష్ట్ర లో సతారా జిల్లాకు చెందిన నయ్ గావ్ లో 1831వ సంవత్సరం జనవరి, 3వ తేదీన సావిత్రీ బాయి జన్మించారని,ఈమెది కూడా బాల్యవివాహమే ఆమె వివాహం గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే గారితో జరిగిందని, వివాహానంతరం సావిత్రీ బాయికీ విద్యాభ్యాసం చేసి ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించడమే గాకుండా కులవ్యవస్థ నిర్మూలనకు, పీడిత ప్రజానీకం పట్ల ఆమె మనసులో ఆలోచనలను గుర్తించిన జ్యోతిరావ్ పూలే బాలికల పాఠశాల ప్రారంభిం చారన్నారు.1848వ సంవత్సరంలోని మహారాష్ట్ర లో పూణే లో ఒక ఇంట్లో బాలికల పాఠశా లను సావిత్రీబాయి ప్రారంభిం చిందని,ఆమె ప్రధానోపాధ్యా యినిగా 9 మంది పిల్లలతో బడి ప్రారంభించిందని,ఈ పాఠశాల నడపడం ఉన్నత , అగ్రవర్ణాలకూ నచ్చలేక సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారని,పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళు విసరడం, అసభ్య పదజాలా న్ని వాడటం చేసారని, బురద తో మలినమైన చీరను కట్టుకొా ని పాఠశాలకు వెళ్ళిన తర్వాత మార్చుకొని,మరల వచ్చేటప్పు డు బురద చీరను కట్టుకొని వచ్చేదని ఎవరైనా అడిగిన ప్పుడు ధైర్యంగా "నా విధిని నేను నిర్వర్తి స్తున్నానని "అని చెప్పేదన్నారు. పట్టువీడక వారు సాగించిన విద్యా ఉధ్యమానికి తక్కువ కాలంలో నే సహకారం గుర్తింపు లభించాయని, ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటయించాడని, సావిత్రి బాయి కి తోడుగా ముస్లిం సమాజానికి చెందిన ఫాతిమా షేక్ సహ ఉపాధ్యానిగా సహక రించారన్నారు. కొంతమంది పుస్తకాలు సేకరించగా,మోరో విఠల్,వాల్వేకర్ ,దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సంహరించారు. 1851లో మరల పాఠశాల ప్రారంభించారు.బాలికల చదువు కోసం విధ్యాభివృద్ధి కోసం సంహరించలని ఆమే విజ్ఞప్తి చేసింది. ఈ కృషిని గుర్తించిన ఆనాటి ప్రభుత్వం 1851 నవంబర్ 16న విధ్యా శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించింది.తన జీవితాన్ని త్యాగం చేసి విధ్యా బోధనకు, బాలికలకు అంకిత మైంది. సాంఘిక దురాచారా లను నిర్మూలన కోసం పెద్దల తో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదని, వితంతువులకు శిరోముండనం చేయబోమం టూ క్షురకులను చైతన్యవంతు లను చేసిందని, అనాద స్త్రీల కు , పిల్లలకు శరణాలయలు , ఆశ్రమాలు ఏర్పాటు చేయిాం చిందని, సత్యశోధక సమాజం లో మహిళ విభాగాన్ని ఏర్పా టు చేసి కులాంతర వివాహాలు జరిపించిందని చివరిగా 1890 లో తన భర్త జ్యోతిరావ్ పూలే మరణిస్తే అంతక్రియలు జరిపే సంధర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుం టే తానే చితికి నిప్పు అంటించి అంత క్రియలు పూర్తిచేసిందని, ఆనాడు ఆమె తెగువకు యావ త్ భారతదేశం ధిగ్భ్రాంతి చెందిందని కొనియాడారు 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్యశిబిరాలు నిర్వహించిం దని, దుర్భలమైన కరువు పరిస్తితుల్లో కూడ రోజుకు 2వేల మంది పిల్లలకు భోజనా లు పెట్టించిందని,1897వ సంవత్సరం , మార్చి 10న ఒక పిల్లవాడు క్షయ వ్యాధితో బాధపడుతుండగా సేవ చేస్తూ ఆమెకు ఆ వ్యాధే సోకి మరణించిందన్నారు. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలు చుకునే సావిత్రీ బాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ఒకధ్రువతారగావెలుగుతూనే ఉంటుందని, ప్రతి మహిళా సావిత్రి బాయి పూలేగారిని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు యం. జామిని, పట్టణ ఇంచార్జ్ యం. జె. విల్సన్ బాబు, ఉపాధ్యక్షు రాలు సాజిదా బేగం, ప్రధాన కార్యదర్శి సిరిశెట్టి పరశురాం కార్యకర్తలు షేక్ సాదిక్, బి.శేఖర్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి



**గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి):** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకుని సావిత్రిబాయి పూలే సంఘం అధ్యక్షురాలు టి.భారతి ఆధ్వర్యంలో పట్టణంలోని సరోజినీ నాయుడు ప్రభుత్వ పాఠశాల లో ఉన్న జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులు అర్పించ డం జరిగినది. సావిత్రిబాయి పూలే అధ్యక్షురాలు భారతి మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్త్రీలంద రిలో పూజ్యూరాలు,తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ సాధికారతకు స్త్రీ విద్యకు ఉద్యమించిన తొలితరం ఉద్యమ నాయకురాలు అట్ట డుగు వర్గాల మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులను నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను పితృస్వామ్య వ్యవ స్థను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి సమాజంలో ఎన్నో అవమా నాలు ఎదుర్కొని దాడులకు గురి అయ్యింది అయినను ఆమె పట్టు వదలకుండా స్త్రీ విద్య కై ఎన్నో పాఠశాలలను ప్రారంభించింది.అంతేకాకుండా స్త్రీల సామాజిక హక్కుల కోసం మహిళా మండలి స్థాపించి మహిళల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు పోరా టాలు నడిపింది తన జీవితాం తం స్త్రీ విద్యకై పోరాటం చేసి కుల వివక్ష అంటరానితనం అతి కిరాతకంగా ఉన్న రోజుల లోనే దాదాపుగా 52 పాఠశాల లు నిర్మించింది సత్యశోధక సమాజాన్ని స్థాపించి ఈ సమాజాన్ని కట్టుబాట్లను వ్యతిరేకించి సత్యశోధకు సమాజంగా మార్చాలని కూడా ఎంతో కృషి చేసింది కృషిచేసి ఈ దేశంలోనే మొట్టమొదటి సారిగా తన భర్తకు తల కొరివి పెట్టి కొత్త సాంప్రదాయ కట్టుబా ట్లకు తెరలేపింది అంతేకాకుం డా పంజాబ్ రాష్ట్రమంతా ప్లేగు వ్యాధి సోకి ప్రజలందరూ కూడా చనిపోతూ ఉంటే అటువంటి టైములో తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ఎంతోమంది మహిళలకు పిల్లలకు సేవ చేసింది చివరకు అదే లెగు వ్యాధితో 1897 మార్చి 10వ తారీఖున ఆమె కూడా తన తుది శ్వాస విడవ డం జరిగినది.ఈరోజును ఈ దేశంలో ఉన్న ప్రతి మహిళ కూడా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి ఈరోజు ఎంతో స్వేచ్ఛగా వారి హక్కులను అనుభవిస్తూ జీవి తాన్ని సుఖంగా జీవిస్తూ ఉన్నారంటే చదువుల తల్లి సరస్వతిసావిత్రిబాయి పూలే గారే కారణం సావిత్రిబాయి పూలే ని కొన్ని కొనియాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో సరోజినీ నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, జి. తనుష్కా మరియు బీఎస్పీ పట్టణ జనరల్ సెక్రెటరీ సిరిశెట్టి పరశురాం,బి. రామాంజనేయు లు, ఆనంద్ రాజు,ఆర్.ప్రవీణ్ కుమార్, బి.వెంకటేష్ పాల్గొనడం జరిగినది.

# మరుగుదొడ్ల కుంభకోణం పై విచారణ



**కాట్రేనికోన,ప్రజాజ్యోతి :**డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యం పంచాయతీ లో జరిగిన మరుగుదొడ్ల కుంభకోణం పై ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ నారాయణలు మంగళవారం విచారణ చేశారు.పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు రూ.55,55 లక్షలు మేర దొడ్డిదారి పట్టినట్లు అభియోగాలు ఉన్నాయి. స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై నాటి కార్యదర్శులు జె వి సత్యన్నారాయణ, కె శ్రీనివాస్, ప్రస్తుత కార్యదర్శి కె వి శ్రీనివాస్ లను విచారించారు. నిందితుడు ఇసుకపట్ల నాగేంద్ర చరవాణి స్విచ్చాఫ్ లో ఉండటం, అందుబాటులో లేకపోవడంతో విచారణ వాయిదా వేశారు.త్వరలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజానీకం సమక్షంలో సంబందిత కార్యదర్శులు అభియోగదారి కంప్యూటర్ ఆపరేటర్ నాగేంద్ర అందరికీ నోటీసులు జారీ చేసి పూర్తి సమాచారం తో, అన్ని రికార్డులతో హాజరు కావాలని విచారణ అధికారులు అన్నారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

**మిగతా పంచాయతీల సంగతేంటి:** స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాట్రేనికోన మండలంలోని మిగతా పంచాయతీలకు విడుదల చేసిన నిధులు, ఖర్చులు విషయాలపైకూడా విచారణ జరగాలనిపలువురు కోరుతున్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు



**బనగానపల్లె( ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 10 :** కొలిమిగుండ్ల మండలంలో పదవ తరగతి పరీక్షల కోసం నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి అబ్దుల్ కలాం మంగళవారం వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా మొత్తం 487 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, అంకిరెడ్డిపల్లె, తిమ్మనాయినిపేట ఉన్నత పాఠశాలల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.

# పారిశుధ్య కార్మికునికి ఆర్థిక సాయం .



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 10 :** కోయిలకుంట్ల. గ్రామపంచాయతీ. జి సి ఆర్. సూర్యనారాయణ రెడ్డి. మరియు. సర్పంచ్. మెట్ల సరళ గారు. మరియు వార్డు సభ్యులు. కలసి. గ్రామపంచాయతీ. పారిశుధ్య. కార్మికుడు. బాల రంగయ్య. చాలా రోజులుగా. అనారోగ్యంతో. బాధపడుతున్నాడు. విషయం తెలుసుకుని. సూర్యనారాయణ రెడ్డి. సర్పంచ్ గారు. వార్డు నెంబర్లు. హాస్పిటల్ కి వెళ్లి. బాధ్యుడికి. ఆర్థిక సాయం చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు

# కనకదుర్గ తాపీ మేస్త్రి సంఘం మారేడిమిల్లి మండలంలో రాజుల పండగ



**మార్చి 11 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్ :** మారేడుమిల్లి మండలంలో ప్రతి ఏటా ఉగాదికి ముందుగా జరుపుకునే పండుగ ఈ రాజుల పండుగ ఈ రాజుల పండగ ఎక్కువగా చేసేది కష్టపడి పని చేసుకునేవారు ఎక్కువ దూర ప్రయాణాలు చేసి పనుల కోసం వెళ్లేవారు అలాగే వర్తక వ్యాపారం చేసుకునేవాళ్లు ఈ పండుగని సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరూ పాలుపంచు కొని అడివి ప్రాంతంలో రాజులకు పూజలు చేసి చాలా ఘనంగా అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఈ పండగని ఊర్లో ఉన్న ప్రతి ఒక్కరితో కలుపుకొని ఇంటింటికి వెళ్లి చెప్పి ప్రతి ఒక్కని ఆహ్వానించి ఈ పండగని చాలా చక్కగా ఆనందంగా జరుపుకుంటూ ఉంటారు.

# సాలూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం.. ఐక్యమత్యం చాటిన మీడియా మిత్రులు!



**ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు :** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో మీడియా ప్రతినిధులంతా ఐక్యమత్యాన్ని చాటారు. సాలూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న కార్యవర్గ ఎన్నికలను పూర్తి చేసేందుకు పట్టణంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులంతా ఏకతాటిపైకి వచ్చారు.ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యులు చర్చించుకుని, ఎటువంటి పోటీ లేకుండా నూతన బాధ్యతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, మీడియా మిత్రుల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నిక ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు, పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో 50 సం పైబడిన తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి




**గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి):** అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారిని 50 సం పైబడిన వారిని అన్యాయంగా తొలగించిన 80 మంది పైగా పారిశుధ్య కార్మికులను, వెంటనే పనిలోకి తీసుకోవా లని నిరావధిక దీక్షలు చేస్తుం టే ప్రభుత్వం పోలీసులు ద్వారా అక్రమ అరెస్టులు చేయడాని ఖండిస్తూ మంగళ వారం గుంతకల్లు సిఐటియు ఆధ్వర్యంలో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ కార్మికులతో ఆస్పత్రి ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భం గా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరా జు, జగదీష్, సిపిఎం పార్టీ మద్దతు తెలుపు తూ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు జగ్గలి రమేష్, మాట్లాడుతూ అనంతపురం సర్వేజనా ఆసు పత్రిలో దాదాపు 30 సంవత్స రాల నుండి అనేక సేవలు చేస్తూ వాళ్ళు ఆరోగ్యాలను లెక్కచేయకుండా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను కొత్తగా వచ్చిన కాంట్రాక్ట్ భాస్కర్ నాయుడు ప్రభుత్వం అండదం డలతో అన్యాయంగా 80 మంది పైగా కార్మికులను 50 సంవత్సరాలు పైబడి ఉన్నా యని తొలగించడం జరిగింది. విద్యార్హతతో సూపర్వైజర్లు తొలగించడం జరిగింది.దీన్ని సిఐటియుగా పూర్తిగా ఖండి స్తూ గత మూడు రోజుల నుండి అనంతపురంలో నిరావ ధిక దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షలను మంగళ వారం తెల్లవారుజామున ప్రభుత్వం పోలీసులు అండదం డతో దీక్ష భంగం చేస్తూ అక్ర మంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టును గుంతకల్లు సిఐటి యు పట్టణ కమిటీ తీవ్రంగా ఖండిస్తూ తొలగించిన కార్మికు లను తీసుకోవాలని విద్యార్హత లేకుండా తీసుకోవాలని. 60 సంవత్సరాలు వరకు పనిచేయ వచ్చు అన్ని హైకోర్టు ఆదేశాల ను వెంటనే అమలు చేయాలని. డిమాండ్ చేశారు.లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిమ్మప్ప, రవి, రాజు, సునీత, సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు రమేష్ , సురేంద్ర,వంశీ పాల్గొన్నారు.

# వైకాపా గుంతకల్లు నాలుగో వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బి.రామాంజనేయులు



**గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని నాలుగో వార్డుకు చెందిన బట్నపాడు. రామాంజనేయులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి, గుంతకల్లు మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల. రామాంజనేయులు ఆదేశాల తో వైసిపి అధిష్టానం నాలుగో వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నన్ను నియమించడం జరిగిందని బట్నపాడు రామాంజనేయులు తెలిపారు. నా పై నమ్మకంతో వైసీపీ నాలుగో వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డికి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు కి, నా నియమకానికి సహకరించిన వైసిపి నాయకులకు, పెద్దలకు, నాతోటి మిత్రులకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం కష్టపడి పని చేస్తానని, నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని రామాంజనేయులు తెలిపారు.

# గ్రామీణ సాంప్రదాయానికి ప్రతిబింబం...ఊరు దేవర కార్యక్రమం


### -ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

### ఘనంగా సుంకాలమ్మ దేవి,మారమ్మ దేవి గుడి ప్రారంభోత్సవం



**హోళగుంద, మార్చ్ 10,ప్రజా జ్యోతి న్యూస్** – గ్రామాల్లో జరిగే ఊరు దేవర కార్యక్రమాలు భారతదేశంలోని గ్రామీణ సాంప్రదాయానికి ప్రతిబింబాలని ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లు అన్నారు. కోగిలతోట గ్రామంలో మంగళవారం శ్రీ సుంకాలమ్మ దేవి,మారమ్మ దేవి ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.అలాగే గ్రామ సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఊరి దేవర కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్, యువ నాయకులు వైకుంఠం శ్రీరామ్,వైకుంఠం సాయి దినేష్, మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్ తదితరులు హాజరయ్యారు..ఈ సందర్భంగా యువ నాయకుడు రంగా,గ్రామస్తులు ముఖ్య అతిథులను బాణాసంచా కాల్చి, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో భాగంగా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి పనుల సామాజిక తనిఖీ సభ



**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి** : కొలిమిగుండ్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి పనుల సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దస్తగిరి బాబు వెల్లడించారు. 2024-25 మధ్యకాలంలో జరిగిన పనులకు సంబంధించి గ్రామస్థాయి తనిఖీలు ఇప్పటికే పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఉపాధి పనులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రజలు, రైతులు ఈ సభదృష్టికి తీసుకురావచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొంటారు.

# పెద్దమ్మ తల్లి గండదీప మహోత్సవ కార్యక్రమానికి హజరైన కాటసాని



**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 10** : బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలం కేంద్రం పోస్ట్ ఆఫీస్ కాలనీ కి చెందిన చాకలి మాయలూరు సుబ్బరాయుడు పెద్దమ్మతల్లి గండదీప మహోత్సవ ఆహ్వానం కార్యక్రమంలో పాల్గొని విందు కార్యక్రమానికి హాజరైన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గారు ఈ. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఎంకే నాయుడు, రజక సంఘం నాయకుడుచాకలి మద్దిలేటి ,రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గోన్నారు

# వేడంగిలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 10.:** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం వేడంగి గ్రామంలో సచివాలయం వద్ద జరిగిన కార్య క్రమంలో గ్రామ సర్పంచ్, తహసీల్దార్ కూటమి నాయకులు చేతుల మీదుగా "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ మాట్లాడుతూ వేడంగి గ్రామంలో మొత్తం 1219 ఖాతాలకు గాను 857 పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ చేయడం జరిగినదన్నారు. పాస్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సి హెచ్ పి పి శారద ఎంపీటీసీ యర్రంశెట్టి నర్సింహారావు, వాటర్ డిస్ట్రిబ్యూ షన్ కమిటీ అధ్యక్షులు పి రామభద్రరాజు, నీటి సంఘం అధ్యక్షులు జి సూర్య నారాయణ రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు మండల టీడీపీ అధ్యక్షులు రుద్ర రాజు రమేష్ రాజు కూటమి నాయకులు పాలవలస తులసీరావు బాలం పురుషోత్తం, దూబా వెంకటేశ్వరరావు కుక్కల మునీంద్రరావు గుడాల శివ ప్రసాద్ నల్లి వెంకటేశ్వరరావు రేఖపల్లి శ్రీనివాసరావు అర్ ఐ కె రాంబాబు వి అర్ ఒ వెంకటేశ్వరరావు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 14, 15వ తేదీలలో గుత్తి కోట ఉత్సవాల నిర్వహణ

### పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించాలి

### ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి: జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 10) :** ఈనెల 14, 15వ తేదీలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఉత్సవాలను పెద్దఎత్తున జయప్రదంగా నిర్వహించాలని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుత్తి కోట ఉత్సవాలు – 2026పై సమన్వయ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, గుత్తిలోని ఫుట్బాల్ గ్రౌండ్లో రెండు రోజులు పాటు భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సహకారం, సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. గుత్తి కోట ఉత్సవాల నిర్వహణ కోసం ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీ, ప్రోటోకాల్, రిసెప్షన్ అండ్ అకామిడేషన్ కమిటీ, పబ్లిసిటీ కమిటీ, స్టేజ్ కమిటీ, కల్చరల్ ప్రోగ్రామ్స్ కమిటీ, ఎగ్జిబిషన్ స్టాల్స్ కమిటీ, ఈవెంట్స్ కమిటీ, ఫోర్ట్ కమిటీ, ఫుడ్ కమిటీ, మెమెంటోస్ కమిటీ, శానిటేషన్ అండ్ డ్రింకింగ్ వాటర్ సప్లై కమిటీ, పబ్లిక్ మొబైలైజేషన్ కమిటీ, ట్రాన్స్పోర్టేషన్ కమిటీ, స్కూల్ కాంపిటీషన్స్ కమిటీ, సేఫ్టీ, సెక్యూరిటీ అండ్ పార్కింగ్ కమిటీ, మెడికల్ క్యాంపుల కమిటీ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవాలను ఆయా శాఖల జిల్లా అధికారులు బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, ఆయా శాఖల పరిధిలో వివిధ కార్యక్రమాలను చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఖ్యాతి పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు ఏర్పాటు ఉండాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, రోడ్లు పరిశుభ్రంగా ఉంచడం, క్లీనింగ్ అండ్ శానిటేషన్ ఏర్పాటు, విస్తృతంగా ప్రచారం నిర్వహించడం చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆయా శాఖలో పరిధిలో స్టాల్స్ ఏర్పాటుచేయాలని, వివిఐపి, ప్రోటోకాల్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఉత్సవాల కోసం బందోబస్తు జాగ్రత్తగా చేయాలని, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గుత్తి కోట ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బిఎస్కే.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎల్డివో విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారి శైలేంద్ర, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, గుత్తి తహసిల్దార్ పుణ్యవతి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ గల్లీకి ఎమ్మెల్యే... ప్రజల సమస్యలకే ప్రాధాన్యం

### రైలుపేట 4వ వార్డులో 'మన వార్డు -- మన ఎమ్మెల్యే కార్యక్రమం పునఃప్రారంభం

### సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించాలంటూ అధికారులకు ఎమ్మెల్యే వేగేశన ఆదేశం



**బాపట్ల మార్చి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** పట్టణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని వేగంగా పరిష్కరించే లక్ష్యంతో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేపట్టిన మన వార్డు -- మన ఎమ్మెల్యే కార్యక్రమం మంగళవారం తిరిగి ప్రారంభమైంది. కార్యక్రమం ఐదవ రోజు సందర్భంగా బాపట్ల పట్టణంలోని రైలుపేట 4వ వార్డును ఎమ్మెల్యే సందర్శించి గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడారు.తమ వార్డుకు ఎమ్మెల్యే స్వయంగా రావడంతో స్థానిక ప్రజలు హారతులు, పూలదండలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ప్రజల రోజువారీ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిచేయడం, తాగునీటి సరఫరా మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, సిమెంట్ రోడ్ల మరమ్మతులు వంటి అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల విన్నపాలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పర్యటనలో ఉన్న మున్సిపల్ అధికారులను పిలిపించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలను ప్రజల గడపకు చేర్చడమే తన లక్ష్యమని తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రతి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి మంగళవారం ఒక వార్డు చొప్పున పర్యటిస్తామని పేర్కొన్నారు. హామీలకే పరిమితం కాకుండా అభివృద్ధిని చేతల్లో చూపిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జ్ పరిశా రమేష్ గౌడ్, వార్డ్ ప్రెసిడెంట్ అద్దంకి సోమశేఖర్, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### : గుమ్మనూరు నారాయణస్వామి







గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి): మంగళవారం పట్టణంలోని మహేంద్ర కళ్యాణమండపంలో బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ ఆస్పత్రి వారి సహకా రంత, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా గుంతకల్లు టిడిపి శమండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు నిరంతరం పరీక్షలు చేయించు కోవడం చాలా అవసరమని తెలిపారు. అలాగే ప్రభుత్వం మరియు వైద్య సంస్థలు నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రజలకు క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్.చోళ్ళ బొజ్జి రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన కూనవరం వైస్సార్సీపీ యూత్ లీడర్ కరక రాజ్ కుమార్

### దుగుట్ట గ్రామంలో మంజూరై పి హెచ్ సి పనులు వెంటనే ప్రారంభించాలి



**కూనవరం మార్చి 10 ( ప్రజా జ్యోతి ) :** పోలవరం జిల్లా, కూనవరం మండలం దూగుట్టలో శాంక్షన్ అయిన పి.హెచ్సి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించాలని దూగుట్ట, కూళ్ళపాడు గ్రామస్థులు రాష్ట్ర ఎస్పీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డి గారికి. సమస్యను వివరించడం జరిగింది దూగుట్ట గ్రామంలో మంజూరైన ప్రభుత్వాసుపత్రిని వేరొక ప్రాంతంలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని, దూగుట్ట పరిసర గ్రామాల ప్రజలకు వరదల సమయంలో సరైన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ వై.ఎస్సార్సీపీ యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ వివరించారు. వైద్యం కోసం 15.కి.మీల దూరం వెళ్ళాల్సివస్తోందని, గర్భిణీల స్త్రీల పర్యవేక్షణ , వృద్దులకు వైద్యం అందుబాటులో ఉండేందుకు పి.హెచ్సి నిర్మాణ పనులు పూర్తి చేసి, స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోడే రమేష్ సోడే మహేష్ ,సోడే వీరయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# గండి కొత్తగూడెం గిరిజనులకు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి



**కూనవరం, మార్చి 10 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం గండి కొత్తగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు తమ తాతల, తండ్రుల కాలం నుండి సాగు చేస్తున్న భూములను సర్వే చేసి సాగు దారులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సీపీఎం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 30 మంది రైతులు కలిసి సీనియర్ అసిస్టెంట్ జల్లి సత్య నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఆ భూములను సాగు చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే భూములను సర్వే చేసి సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగమణి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, తెల్లం తమ్మయ్య, దాసు, వీరయ్య, పొద్దయ్య, ముత్తయ్య, వినోద్, కన్నయ్య తదితరులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విజ్ఞాన వారోత్సవాల్లో ఆదర్శ పాఠశాలకు జిల్లా స్థాయిలో ప్రతిభ.

**రుద్రవరం మార్చి 10 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజ్ఞాన వారోత్సవాలు -- 2026 కార్యక్రమాలలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయిలో మొదటి మరియు రెండవ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాల రుద్రవరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తమ ప్రతిభను కనబరుస్తూ జిల్లా స్థాయిలో మంచి ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు.

**జిల్లా స్థాయి లో ఫలితాలు:**
పోస్టర్ ప్రజెంటేషన్ -- 1వ స్థానం : ఓ. చరిత
ఫాన్సీ డ్రెస్ -- 2వ స్థానం : మధు చరణ్
టీచర్ డిబేట్ లో -- 1వ స్థానం : నాజియా మునిసా బేగం మేడం ఫిజిక్స్ టీచర్
టీచర్ ఫాన్సీ డ్రెస్ -- 1వ స్థానం : సుప్రియా టి జి. టి సైన్స్.



ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మరియు వైస్ ప్రిన్సిపాల్ రజినీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అలాగే ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పాల్గొన్న నాజియా మున్నిసా బేగం సుప్రియా మేడం విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# గాయపడిన హెడ్ కానిస్టేబుల్‌కు ఎస్పీ వకుల్ జిందాల్ ఆర్థిక సహాయం



**గుంటూరు మార్చి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** విధి నిర్వహణ అనంతరం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్‌కు గుంటూరు జిల్లా పోలీస్ శాఖ అండగా నిలిచింది. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, మానవీయ దృక్పథంతో స్పందించి చికిత్స నిమిత్తం రూ.99,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న హెచ్‌సీ 2915 షేక్ నజీర్ గత నెల 13న అసెంబ్లీ సమావేశాల బందోబస్తు విధులు ముగించుకుని గుంటూరులోని తన నివాసానికి వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.99,000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ కుమారుడు షేక్ నౌషాద్ అహ్మద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే విధి నిర్వహణలో ప్రయాణించే సమయంలో పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే ద్వారా సిబ్బంది సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ సురేష్ పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళ్ళులర్పించి మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె (ప్రతినిధి )ప్రజా జ్యోతి మార్చి = 10 :** బనగానపల్లె నియోజక వర్గం లోనిబనగానపల్లె మండలం కైప గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బాల తిమ్మారెడ్డి వయసు (73 సంవత్సరాలు) మృతిచెందడంతో విషయాన్ని తెలుసుకొని మృతదేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఈ కార్యక్రమంలో కైప మురళీమోహన్ రెడ్డి,కర్నూలు సాదుల సత్యనారాయణ రెడ్డి, కైప సాధుల సత్యనారాయణ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, లాయర్ భూపాల్ రెడ్డి, ఎస్ రమణారెడ్డి, సంకలాపురం శ్రీనివాసరెడ్డి సుబ్బులక్ష్మి రెడ్డి, వడిశెల శేషశయన రెడ్డి, కైప ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు

# రవ్వలకొండను కాపాడు కుందాం

**బనగానపల్లె (ప్రతినిధి)ప్రజా జ్యోతి మార్చి = 10 :** నిజమే అన్నగారు బనగానపల్లె నియోజకవర్గంలో రవ్వల కొండపై కాలజ్ఞానం రాసిన బ్రహ్మంగారికికూడ తెలియ దేమొ కొండా మాయమైతాదని ఆయనే ఊహించలేదు మైనింగ్ అక్రమా క్రులు అంతగా చల రేగిపోతూ రవ్వలకొండను మాయం చేస్తూ కోట్లకు కోట్లు గడించూతున్నారు కానీ ప్రపంచానికి భవిష్యత్తు విజ్ఞానం అందించిన బ్రహ్మంగారి తీపి గుర్తుగా ఉన్న రవ్వలకొండను తవ్వుతున్నారు ఇప్పటికైనా పరిరక్షించుకుందాం ప్రజలు చైతన్య మంతులై గత చరిత్ర వైభవానికి నిలవేత్తు సాక్షానికి నిలుస్తున్న రవ్వలకొండను కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి జ్ఞాపకాలను స్మరిచు కుంటు రవ్వలకొండను కాపాడు కోవలసిన బాధ్యత ఎంతైనా మన అందరిపై ఉంది రండి కదలిరండి రవ్వలకొండను కాపాడుకుందాం

# మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ జాతీయ పురస్కారం.... అభిమానుల సందడి.



**రుద్రవరం మార్చి 10 ప్రజా జ్యోతి న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు దక్కడం అభిమానులకు ఎంతో ఆనందదాయకమని చిరు ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలమూరు గోవిందరెడ్డి అన్నారు . మంగళవారం ఆలమూరు గ్రామంలో మిత్రమా సేవాసమితి ఆధ్వర్యంలో చిరు అభిమానుల సమక్షంలో జరిగిన ఆనందోత్సవ కార్యక్రమంలో భాగంగా గోవింద రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి తన సొంత నిధులతో సమాజ సేవ చేయాలనే సంకల్పంతో నేత్రదానం రక్తదానం విద్యాదానం లాంటి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . అలాగే వారు నమ్ముకున్న సినీ రంగానికి చేసినటువంటి కృషిని గుర్తించి 2025 సంవత్సరానికి గాను గౌరవపదమైన ఎన్టీఆర్ నేషనల్ అవార్డు ఇవ్వడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని మెగా ఫ్యామిలీ అభిమానులందరి తరుపున మనస్ఫూర్తిగా మెగాస్టార్ చిరంజీవికి అభినందనలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ , రంగారావు , తిరపతయ్య , నరసింహులు , వలి భాష , రాముల కోట శ్రీనివాసులు , వెంకటరమణ పలువురు చిరు అభిమానులు పాల్గొన్నారు .

# ప్రజాసేవ రత్న అవార్డు అందుకున్న యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డిని ఘనంగా సత్కరించిన జె వి వి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్



గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి) :ప్రజాసేవ రత్న అవార్డు అందుకున్న యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి ని మంగళవారం యాడికి తాహసిల్దార్ కార్యాలయం నందు జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ ప్రతాపరెడ్డి ని ప్రజాసేవ రత్న అవార్డుతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తాహసిల్దార్ ప్రతాపరెడ్డి వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కై కార్యాలయానికి వచ్చే ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యలు శ్రద్ధగా విని చక చక సమస్య లు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఆయన యాడికి మండలంలో ప్రజల మన్ననలు పొందారని నిరంతరం నిస్వా ర్థంగా విశిష్ట సేవలు అందించే అధికారులను సత్కరించు కోవలసిన బాధ్యతపై జన విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ లాంటి సంస్థలపై ఎంతై నా ఉందని పేర్కొన్నారు. అనంతరం ప్రజాసేవ రత్న అవార్డుతో ఘనంగా సత్కరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాడికి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రామానుజపురం ఎం.పి.పి. పాఠశాలకు కలర్ ప్రింటర్ వితరణ



**( పోలవరం ప్రతి నిధి ప్రజాజ్యోతి ) :** విద్యార్థులకు ఆధు నిక విద్యా బోధనను చేరువ చేయాలనే లక్ష్యంతో ఏలూరు జిల్లా రామానుజ పు రం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామ సర్పంచ్ అడపా నాగలక్ష్మి--రాంబాబు గారు బుధవారం ఒక కలర్ ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు.

**సాంకేతికతతో మెరుగైన విద్య:** ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సాంకేతిక సదుపాయాలు కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలలో బోధనా సామగ్రిని మరింత ఆకర్షణీయంగా తయారు చేసు కోవడానికి, విద్యార్థుల ప్రాజెక్ట్ పనులకు ఈ కలర్ ప్రింటర్ ఎంతో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పాఠశాలలో మరిన్ని వసతులు కల్పించేందుకు పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని సర్పంచ్ దంపతుల చొరవను అభినందించారు. కోనే శ్రీనివాస్ సహకార సంఘం అధ్యక్షులుసుంకర రాజేష్ ఎం. పి.టి.సి. సభ్యుడువామిశెట్టి మధు ఉప సర్పంచ్‌యర్రమళ్ళ రాజు గ్రామ కమిటీ అధ్య క్షులుఎన్డీఏ కూటమి నాయకులు, పంచాయితీ కార్యదర్శి మరియు పాఠశాల సిబ్బంది.గ్రామ అభివృద్ధిలో విద్యా రంగానికి పెద్దపీట వేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మర్రిగూడెం పాఠశాలలో 'మాక్ ఎలక్షన్' సందడి

## ఉత్సాహంగా ఓటు వేసిన విద్యార్థులు

## ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన




**కూనవరం, మార్చి 10 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు 'మాక్ ఎలక్షన్' (నమూనా ఎన్నికలు) కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా స్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల విద్యార్థి నాయకుడిని ఎన్నుకునేందుకు ఈ ఎన్నికలు నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అచ్చం అసలు ఎన్నికల లాగే.. సాధారణ ఎన్నికలను తలపించేలా పాఠ శాల ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశారు. పోటీలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక గుర్తు లను కేటాయించడమే కాకుండా, విద్యా ర్థుల నుండే ఎన్నికల అధికారులను నియ మించారు. ఓటు వేయడానికి వచ్చిన వి ద్యార్థులకు ఇండెలిబుల్ ఇంక్ (చెరగని సిరా) పూసి, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ కంపార్ట్‌మెంట్‌లో రహస్య బ్యాలెట్ పద్ధతి ద్వారా ఓటు వేసేలా చర్యలు తీసుకున్నారు. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు: పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉదయం నుండే ఉత్సాహంగా వరుస క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు విలువను, ఎన్నికల నిర్వహణ తీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని విద్యార్థులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా జిలకర్ర విక్రమ్ ఎంపిక



**గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా యువజన విభాగంలో భారతీ య జనతా యువ మోర్చా జిల్లా కమిటీ నందు గుంతకల్లు పట్టణానికి చెందిన జీలకర్ర విక్రమ్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిలకర్ర. విక్రమ్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు సంబంధిం చిన అనేక సమస్యల పరిష్కా రం విషయంపై కృషి చేస్తానని అలాగే నాపై నమ్మకంతో బాధ్య త ఇచ్చిన పార్టీ యొక్క అభివృద్ధికై శక్తి వంచన లేకుం డా కృషి చేస్తానని పార్టీ నాయ కులు పెద్దలు సూచన సలహా లతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని తెలియజే స్తూ నన్ను గుర్తించి నాకు యువ మోర్చా జిల్లా ఉపాధ్య క్షుడిగా బాధ్యత రావడానికి సహకరించిన పెద్దలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ కి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డికి, జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కి,రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులుకి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శివతేజేశ్వర్ రెడ్డి కి, బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు కి,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి కి, సీనియర్ నాయకులు పసుపుల హరిహరనాథ్ కి, కొలిమి శేఖన్న కి, రంగన్న కి, పురంధర్ కి ధన్యవాదాలు తెలుపుకుంటూ అలాగే బిజెపి ఇతర నాయకులకు పెద్దలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# మతిస్థిమితం లేని వృద్ధురాలికి అంత్యక్రియలు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలోని పలు గ్రామాల్లో బిక్షం ఎత్తుకొని సంచరించే మతిస్థిమితం లేని అనాధ వృద్ధురాలు మరణించింది. సోమవారం సాయంత్రం తిమ్మాపురం రామాలయం వద్ద అనారోగ్యంతో పడి ఉండడంతో పంచాయ తీలో పనిచేసే ఈశ్వరరావు అనే వ్యక్తి ఆమెను 108 ద్వారా అమలాపురం ఏరియా ఆసుప త్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళ వారం ఆమె మరణించింది. ఏంటో సమీపం లోనే స్మశానంలో అంత్యక్రియలు నిర్వహిం చారు. ఈశ్వరరావును పలువురు అభినం దించారు

# తణుకులో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, డైరెక్టర్ జగదీశ్వరికి ఘన స్వాగతం





**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్ ) చైర్మన్ అనిమిని రవి నాయుడు, డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పర్య టించారు. పట్టణంలోని క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన వీరికి స్థానిక నేతలు, క్రీడాకారులు ఘన స్వాగ తం పలికారు.

**ఎమ్మెల్యే నివాసంలో ఆత్మీయ సత్కారం :** ఈ పర్యటనలో భాగంగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నివాసానికి చేరుకున్న చైర్మన్, డైరెక్టర్‌లకు నియోజకవర్గ టీడీపీ మహిళా నేతలు సాదరంగా ఆహ్వానం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**క్రీడల అభివృద్ధిపై చర్చ :** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను ఈ సందర్భంగా నేతలు అభినందించారు.

**క్రీడా వికాస కేంద్రాల బలోపేతం:** గ్రామీణ మరియు పట్టణ స్థాయిల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ కేంద్రాల అభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

**మెరుగైన వసతులు:** క్రీడాకారులకు అధునాతన శిక్షణ మరియు వసతులు కల్పించడం ద్వారా రాష్ట్రం నుంచి మేటి క్రీడాకారులను తయారు చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా విభాగం నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వశాంతి హై స్కూల్ నందు దండి మార్చ్ 2.0 పోస్టర్లు ఆవిష్కరణ



**ఆళ్లగడ్డ మార్చి 10 ప్రజా జ్యోతి న్యూస్ :** భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మార్చి 12వ తేదీన డ్రగ్స్ కు వ్యతిరేక ఉద్యమంగా దండి మార్చ్ 2.0 కార్యక్రమం సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ లో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు, దండి మార్చ్ 2.0 ఆళ్లగడ్డ నియోజకవర్గం కోఆర్డినేట్ టి అమీర్ బాషా ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ ప్రతిజ్ఞ ఉంటుంది. మంగళవారం ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్లో దండి మార్చ్ 2.0 పోస్టర్ను గౌరవ అధ్యక్షులు శ్రీ శ్రీనాథ్ రెడ్డి, అధ్యక్షులు టి అమీర్ బాషా, కోశాధికారి వైఎస్ చంద్రశేఖర్ ప్రారంభం చేశారు ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ ఆళ్లగడ్డ టౌన్ లో 12వ తేదీ ఉదయం 9 గంటల 45 నిమిషాలకు పాత బస్టాండ్ నుండి 1500 మంది విద్యార్థులతో జాతీయ జెండాలతో ర్యాలీ ప్రారంభమై నాలుగు రోడ్ల కూడిలి వరకు సాగి మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమంతో ముగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేయుటకు అందరి సహాయ సహకారాలు కావాలని కోరారు.

# అణగారినవర్గాల విద్యావ్యాప్తికై కృషి చేసిన సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే

సావిత్రిబాయి పూలే వర్ధంతి..... నివాళులు అర్పించిన నాయకులు



**హోళగుంద, మార్చ్ 10,ప్రజా జ్యోతి న్యూస్–** అణగారిన వర్గాల విద్యావ్యాప్తికై,సమాజంలో అసమానతల నిర్మూలనకై ఆలుపెరుగని పోరాటంచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని దళిత సీనియర్ నాయకులు, జర్నలిస్ట్ చలపతి పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బాలాజీ పెట్రోలియం బంక్ ఆవరణలో సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి ఆధ్వర్యంలో ఘనంగా అమ్మ సావిత్రిబాయి పూలే గారి చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఆనాడు సమాజంలో సావిత్రి బాయి పూలే మీద రాళ్ళు విసిరిన,బురద చల్లినా వాటిన్నింటిని భరించి... అణగారిన వర్గాల బిడ్డలకు, మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించి మన బతుకుల్లో వెలుగులు నింపిన త్యాగమయి అని అన్నారుకార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు, రంగన్న, జర్నలిస్ట్ చలపతి, నాగరాజు, జేరుబండి నాగరాజు, దళిత యువ నాయకులు హనుమంతు, మృత్యుంజయ, మల్లి, మూర్తి, మార్లమడికి భాస్కర్, ఎర్రిస్వామి, గోవిందు రాజు,కృష్ణ, చిదానంద,సురేష్ వరాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు డిమాండ్



**ఎటపాక, మార్చి 10 (ప్రజాజ్యోతి):** పోలవరం నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం నరసింగపేట ఆర్ అండ్ ఆర్ కాలనీలో నక్క సూరిబాబు అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్లపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై చూపిస్తున్న శ్రద్ధ, నిర్వాసితుల పునరావాసంపై చూపడం లేదని విమర్శించారు. ఎటపాక మండలంలో ఉన్న ఐదు పునరావాస కాలనీల్లో నేటికీ పూర్తిస్థాయి సౌకర్యాలు లేక నిర్వాసితులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ నాటికి ముంపు గ్రామాలను ఖాళీ చేయించి కాలనీలకు తరలిస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు.ముఖ్యంగా కాలనీల్లో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, స్మశాన వాటికలు, ప్లే గ్రౌండ్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశు వైద్యశాలల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు.నిర్వాసితులకు కేటాయించిన భూముల్లో సాగునీటి వసతి కల్పించాలని, 100 శాతం సబ్సిడీతో సోలార్ బోర్లు ఏర్పాటు చేసి డ్రిప్ పరికరాలను అందజేయాలని డిమాండ్ చేశారు. రాబోయే వ్యవసాయ సీజన్ నాటికి సాగుకు సిద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి., మండల కార్యదర్శి కాకా అర్జున్, మండల కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ, ఐ. పద్మ, పూనెం వెంకట్రావు, గద్దల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు గడువు మార్చి 17 వరకు పొడిగింపు

పోలవరం మండలంలో ఉత్సాహంగా సాగుతున్న నమోదు ప్రక్రియ

జనసైనికుల కుటుంబాలకు భద్రత మరియు భరోసా కల్పించడమే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

సభ్యత్వం తీసుకోవాలనుకునే వారికి రాయితీ కల్పిస్తూ, సొంతంగా 100 రూపాయలు తగ్గించి కేవలం 300 రూపాయలకే నమోదు చేస్తున్నారు.



(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి): జనసైనికుల కుటుంబాల భద్రత మరియు భరోసా కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రతిష్టాత్మక సభ్యత్వ నమోదు కార్యక్రమం పోలవరం మండలంలో అత్యంత వేగంగా కొనసాగుతోందని మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని తెలిపారు.

**గడువు పొడిగింపు:** వాస్తవానికి మార్చి 10తో ముగియవలసిన సభ్యత్వ నమోదు గడువును, పార్టీ అధినేత ఆదేశాల మేరకు మార్చి 17వ తేదీ వరకు పొడిగించినట్లు చిన్ని పేర్కొన్నారు.

**నమోదు లక్ష్యం:** మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, ఉపాధ్యక్షులు తేలగంశెట్టి రాం ప్రసాద్ పర్యవేక్షణలో ఇప్పటి వరకు సుమారు 260 సభ్యత్వాలు పూర్తి చేసినట్లు మహిళా నాయకురాలు సిగిలి సీత వెల్లడించారు.

**బీసీ కాలనీలో స్పందన:** మంగళవారం బీసీ గ్రామానికి చెందిన నాయకులు ముంగర వెంకట్రావు ఆధ్వర్యంలో, రాంప్రసాద్ సహకారంతో భారీ సంఖ్యలో కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారు.

**ప్రత్యేక రాయితీ ప్రకటన:** జనసేన సభ్యత్వం తీసుకోవాలనుకునే వారికి మహిళా నాయకురాలు సిగిలి సీత ఒక కీలక ప్రకటన చేశారు. పార్టీ నిర్ణయించిన రుసుములో 100 రూపాయలను తమ సొంతంగా భరిస్తూ, కేవలం 300 రూపాయలకే సభ్యత్వం నమోదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ రాయితీ మార్చి 17 వరకు అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

**సంప్రదించాల్సిన నంబర్:** సభ్యత్వం తీసుకోవాలనుకునే ఆసక్తి గల వారు 9703136782 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

# ఘనంగా సుంకలమ్మ దేవి,మారమ్మ దేవి ఆలయాల ప్రారంభోత్సవం

హాజరైన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు శ్రీనివాసులు






**హోళగుంద,మార్చ్ 10, ప్రజా జ్యోతి న్యూస్:–** మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో మంగళవారం గ్రామదేవతలు శ్రీ సుంకలమ్మ దేవి,మారమ్మ దేవి ల ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు హాజరయ్యారు.ముందుగా మండల కేంద్రం హెూళగుందలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోగిలతోట గ్రామానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముందుగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.అనంతరం వారు మాట్లాడుతూ తనపై ఇంతలా ఆధారాభిమానాలు చూపుతున్న కోగిలతోట గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్ తో భూమి కబ్జా యత్నం?

నకిలీ సంతకమే అని తేల్చి చెప్పిన ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్

పోరుమామిళ్ల మండలములో చక్కర్లు కొడుతున్న ఫేక్ డాక్యుమెంట్స్ రైతులు తస్మాత్ జాగ్రత్త





**పోరుమామిళ్ల అర్బన్ మార్చి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం లచ్చుంపల్లె గ్రామంలో సర్వే నెం.42/1లో ఉన్న భూమిపై వివాదం చెలరేగింది. మాజీ సైనికుడు నాగిరెడ్డి రామ చంద్రారెడ్డి తనకు ప్రభుత్వం కేటాయించిన భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.1994లో పోరుమామిళ్ల మండలం లచ్చుంపల్లె గ్రామం సర్వే నెం.42/1లో ఖాతా నెంబర్ 35లో ఉన్న 3.62 ఎకరాల భూమిని ప్రభుత్వం తనకు కేటాయించిందని ఆయన తెలిపారు. ఇదే విధంగా తన భూమి పక్కనే తన అన్నకు కూడా భూమి ఇచ్చినట్లు చెప్పారు. తాను ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉండటం వల్ల, తన అన్న (నాగిరెడ్డి శంకర్ రెడ్డి) సాగు చేస్తానని చెప్పడంతో భూమిని అతని ఆధీనంలో ఉంచినట్లు తెలిపారు.అయితే తరువాత తన అన్నే భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడని, పక్కనే ఉన్న వ్యక్తి అక్రమంగా 20 గదులు నిర్మించాడని ఆరోపించారు. ఆ వ్యక్తి మరియు తన అన్న కలిసి భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.2025 సెప్టెంబర్ 12న కూలీలతో ఫెన్సింగ్ వేయిస్తున్న సమయంలో అవతల వ్యక్తి వచ్చి అడ్డుకున్నాడని చెప్పారు. భూమి తమ అన్న అమ్మేశాడని చెప్పడంతో, ఆధారాలు చూపించాలని అడిగితే చూపించాల్సిన అవసరం లేదని బెదిరించారని పేర్కొన్నారు.ఈ విషయంపై అప్పటి ఎస్సై ఆర్వీ కొండా రెడ్డి ఇరువురిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి తన వద్ద ఉన్న డాక్యుమెంట్లు పరిశీలించారని, భూమిపై సర్వహక్కులు తనకే ఉన్నా యని తెలిపారని అన్నారు. అయితే అవతల వ్యక్తి మాజీ ఎమ్మెల్యే భర్త జె. ప్రభాకర్ అగ్రిమెంట్ చూపించాడని తెలిపారు.ఆ అగ్రిమెంట్‌పై ఉన్న సంతకం తనది కాదని అనుమానం రావడంతో ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపగా, (అడ్మిటెడ్ సిగ్నేచర్స్ (ఎ ఎస్ 1--ఎ ఎస్ 11) మరియు స్పెసిమెన్ సిగ్నేచర్(ఎస్ ఎస్ 1, ఎస్ ఎస్ 2)తో పోల్చి చూడగా, క్వశ్చన్డ్ సిగ్నేచర్ (క్యూ 1) తనది కాదని ఫోరెన్సిక్ పరీక్షలో నిర్ధారణ అయ్యిందని తెలిపారు)అన్ని లీగల్ డాక్యుమెంట్లు తన దగ్గర ఉన్నప్పటికీ, నకిలీ అగ్రిమెంట్‌తో భూమిని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తన పొలంలోకి వెళ్లకుండా కంచె వేసి అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ రక్షణ ఇవ్వలేమని చెప్పారని తెలిపారు. ఆర్డీఓ, ఎమ్మార్వోలకు కూడా ఫిర్యాదు చేయగా, ఎమ్మార్వో పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని లేఖ ఇచ్చినా కూడా పోలీసులు రక్షణ కల్పించలేదని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తాను మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని, జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని మాజీ సైనికుడు నాగిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.కావున జిల్లా అధికారులు విచారణ జరిపి తన భూమికి రక్షణ కల్పించాలని ఆయన కోరుతున్నారు.

# అంబవరం సైకాలాజికల్ రీసెర్చ్ అండ్ వెల్ బీయింగ్ అసోసియేషన్ మరియు కె.ఎస్.ఆర్.ఎమ్ మధ్య అవగాహన ఒప్పందం.



**మార్చి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** విద్యార్థుల మానసిక ఆరోగ్యం, కౌన్సెలింగ్ సేవలు మరియు సైకాలజికల్ పరిశోధనలను ప్రోత్సహించేందుకు కడప లోని కే.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఆటోనమస్) అలాగే విజయవాడకు చెందిన అంబవరం సెంటర్ ఫర్ సైకాలజికల్ రీసెర్చ్ అండ్ వెల్‌బీయింగ్ అసోసియేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు మరియు సిబ్బందికి మానసిక ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అంబవరం సైకాలాజికల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ వెల్ బీయింగ్ అసోసియేషన్ ఫౌండర్ మరియు వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి డా అంబవరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ద్వారా కళాశాలలోనీ విద్యార్థులకు కౌన్సెలింగ్ సేవలు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిత్వ వికాసంపై వర్క్‌షాప్‌లు, సైకాలజికల్ అసెస్‌మెంట్‌లు, కెరీర్ గైడెన్స్ పరీక్షలు, మరియు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదేవిధంగా విద్యార్థుల అభ్యాస విధానాలు, ప్రవర్తన మరియు మానసిక ఆరోగ్యంపై సంయుక్త పరిశోధనలు కూడా చేపట్టనున్నారు అని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకుల కోసం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు నిర్వహించి, విద్యార్థుల సమస్యలను గుర్తించి వారికి సరైన మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ మరియు ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ఒత్తిడిని తగ్గించడం మరియు సమగ్ర అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకునామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారి మానసిక ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఉపయోగకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, అంబవరం సైకలాజికల్ రీసెర్చ్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ ప్రతాప్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్, ఐ క్యూ ఏ సి డీన్ డాక్టర్ విజయ్ కిషోర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ప్లాంట్ యూనిట్ లో దుండగుల దొంగతనం



**నందవరం మార్చ్ 10 (ప్రజాజ్యోతి ):** నాగలదిన్నె గ్రామంలో నగిరి తో కాలిని లో ఉన్న ఎన్టీఆర్ మినరల్ వాటర్ ప్లాంట్ యూనిట్ ని దుండగులు ధ్వంసం చేశారు. మంగళవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు యూనిట్ తాళాలు పగులగొట్టి ప్లాంట్ లోపల వాటర్ మిషిన్ లో ఉన్న 5 రూపాయల కాయిన్స్ దొంగతనం చేశారు. ఈ ఘటనలో సుమారు 10 వేల రూపాయలు చోరీ జరిగినట్లు ప్లాంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని, దొంగతనం ఘటనతో తాగినీటి సరఫరా నిలిచి వేసవి తాపంతో ఇబ్బందులు పడుతున్నామని నాగలదిన్నె గ్రామ ప్రజలు కోరుతున్నారు. దుండగుల చర్యతో ప్లాంట్ మిషిన్ కూడా చెడిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# సావిత్రిబాయి పులే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన..టిడిపి శ్రేణులు



**మైలవరం/జి.కొండూరు:( మార్చి 10,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టి ప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరం లోని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయం నందు మంగళవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు దివంగత సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో సందర్శించినఅంకెం ఇందిరా ప్రియదర్శిని...!!





**జి .కొండూరు:( మార్చి 10,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని మంగళవారం మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత ను కలిసి కోతుల వాగు ను అభివృద్ధి పరచి చిన్న నందిగామ తో పాటు కోడూరు గ్రామ పరిధిలోని వెయ్యి ఎకరాల ఆయకట్టు రైతులకు నీటి ఎద్దడి ఇబ్బందులు లేకుండా నూతనంగా పంపు హౌస్ నిర్మాణం చేయాలని కొరారు.అలాగే ఈ ప్రతిపాదనను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచనలతో డైరెక్టర్ ఇందిరా ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈరోజు ఉదయం కోతుల వాగును డీఈ చెన్నారెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్ గారు, డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని పరిశీలించి నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారి సహకారంతో త్వరలోనే నూతన పంపు హౌస్ నిర్మాణం చేపడతామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ధనేకుల బుల్లిబాబు, కోయ పాపారావు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- చీడివలస లో కోటి రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు , కాలువల ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్
- మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత అభివృద్ధి చెందుతాయి
- గత ప్రభుత్వ కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు
- భవిష్యత్ లో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తా : ఎమ్మెల్యే కూన రవికుమార్





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.బూర్జ మండ లం చీడివలస గ్రామంలో కోటి రూపాయల తో నిర్మించిన సీసీ రోడ్లు, కాలువల ప్రారంభోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభు త్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.గ్రామాల్లో రహ దారులు, కాలువలు వంటి మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.చీడివలస గ్రామంలో గత ప్రభుత్వ కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని కూటమి ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే సీసీ రోడ్లు మరియు కాలువలు నిర్మాణం చేయడం వలన గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి మౌలిక వసతులను బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పేడ రామ్మోహన్ ,మార్ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ , నగరాల డైరెక్టర్ పిల్లా కన్నం నాయుడు ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెల్ షాప్ లో చోరీకి పాల్పడ్డ కొత్తవలస గిరిజన బాలల పాఠశాల విద్యార్థులు

### సీ.సీ కెమెరాలు ద్వారా గుర్తింపు.

**అనంతగిరి మండలం. మార్చి 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** విద్యార్థి దశలో విద్యాబుద్ధులు నేర్చుకోవలసిన విద్యార్థులు విద్యాబుద్ధులు మరిచి చిన్న వయసులో వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి కొత్తవలస బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8.వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు సోమవారం రాత్రి అనంతగిరి ఎమ్మార్వో కార్యాలయానికి ఎదురుగా ఉన్న సెల్ షాప్ లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. షాపులో ఉన్న సెల్ ఫోన్లు ఇతర వస్తువులు దొంగిలించారు.దొంగలించిన వస్తువుల ఖరీదు సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటాయని సెల్ షాప్ యజమాని అంచనా వేశారు. సెల్ షాప్ కు సీ.సీ కెమెరాలు ఉండడంతో కొత్తవలస బాలుర ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. కొత్తవలస బాలురఆశ్రమ పాఠశాలలో క్రమశిక్షణ అనేది మచ్చుకు కూడా కనబడదని విచ్చలవిడిగా విద్యార్థులను విడిచి పెట్టడం వల్ల విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడడం విచారించదగ్గ విషయమని స్థానికులు చెప్తున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం... వైసిపి నాయకులు బైరి బ్రహ్మాం.



రుద్రవరం మార్చి 10 ప్రజా జ్యోతి న్యూస్ : పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచాలని వైసీపీ నాయకుడు బైరి బ్రహ్మం అన్నారు. మంగళవారం రుద్రవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ బైరివిజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో దాదాపు 300 కుటుంబాలకు డస్ట్ పిన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలో ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తడి పొడి చెత్తను సేకరించి గ్రామ వెలుపలకు మళ్లించి డంపింగ్ యాడ్ లో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఆయా కాలనీలా ప్రజలు డస్ట్ పిన్నుల ద్వారా తడి పొడి చెత్తలను పారిశుద్ధ కార్మికులు కాలనీలకు వచ్చిన సమయంలో డస్ట్ పిన్నులలో వేయాలన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకరించాలని కోరారు.

# ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి కార్యక్రమం



**ఆళ్లగడ్డ మార్చి 10 ప్రజా జ్యోతి న్యూస్ :** ఏపీ ఎన్ జి జీవో సంఘ వ్యవస్థాపక సభ్యులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు, అగ్ర నాయకులు శ్రీ ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి కార్యక్రమం మార్చి 10వ తేదీన స్థానిక ఆళ్లగడ్డ పురపాలక సంఘంలో నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఆళ్లగడ్డ జిల్లా కార్యవర్గ సభ్యులు, మరియు ఆళ్లగడ్డ తాలూకా యూనిట్ సభ్యులు మరియు ఉద్యోగులు అందరూ ఈ సమావేశమునకు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆమనగంటి శ్రీరాములు యొక్క సేవలను వారు ఏపీ ఎన్జీవోస్ సంఘ వ్యవస్థాపనకు చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ తాలూకా అధ్యక్షులు, తాలూకా కార్యదర్శి మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆమనగంటి శ్రీరాములు జయంతిని ఘనంగా జరుపుకున్న: ఏపీ ఎన్ జి జి ఓ ఎస్



**గోపవరం మార్చి 10 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ బద్వేల్ తాలూకా కార్యాలయం నందు ఆమనగంటి శ్రీరాములు 105 జయంతి నీ పురస్కరించుకొని రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి విద్యాసాగర్ మరియు ప్రధాన కార్యదర్శి జివి రమణ, కడప జిల్లా అధ్యక్షులు. శ్రీనివాసులు ఆదేశం ఆదేశాల మేరకు10-03-2026 తేదీన బద్వేల్ ఏపీ ఎన్జీవో హోం నందు ఘనంగా అభినందన సభ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బద్వేల్ అధ్యక్షులు టీ. నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. ఆమనగంటి శ్రీరాములు గారు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కత్తి బ్రహ్మయ్య మరియు కే. రామసుబ్బయ్య, ఎం. పిచ్చయ్య లను ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి. శివరామిరెడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ సాదు వెంకటేశ్వర్లు ట్రెజరర్ కే. రమణయ్య వైస్ ప్రెసిడెంట్. వెంగయ్య,ఎం విరమణయ్య,ఎస్.సుబ్బారాయుడు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు

# ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన



**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** తూపాటి పల్లయమ్మ గారి కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో తూపాటి బుల్లచ్చయ్య గారి భార్య పల్లయమ్మ ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పల్లయమ్మ పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించినలిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ః నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ః ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముచ్చర్ల దాసు ,తూపాటి బాబ్జి,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,దాడి పుత్తయ్య ,తూపాటి రాంబాబు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందించిన సిరివెళ్ల తహసిల్దార్ విజయశ్రీ



**శిరివెళ్ళ మార్చి 10 ప్రజా జ్యోతి న్యూస్ :** గడువు ఇవ్వాలంటూ మొరపెట్టుకున్న ఫార్మర్స్ శిరివెళ్ల మండల పరిధిలోని కోట పాడు గ్రామంలో గల ఎస్ ఎస్ పి రాజకుమార్ ఫార్మర్ వేర్ హౌస్ గోడౌన్ ను తహసిల్దార్ ఐ.విజయశ్రీ బ్యాంకు సిబ్బంది మంగళవారం సందర్శించారు. సుమారు నెల రోజుల క్రితం యాల్లూరు కెనరా బ్యాంక్ మేనేజర్ సీజ్ చేయగా గోదాములో ఉన్న దాన్యం గల రైతులు ధాన్యం ఎక్కడ దెబ్బతింటుందోనని ఆందోళన చెందుతూ నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేయడం పట్ల స్థానిక శిరివెళ్ల తహసిల్దార్ గారిని వేర్ హౌస్ గోదామును పరిశీలించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జెసి ఆదేశించడంతో తహసిల్దార్ ఐ.విజయశ్రీ మంగళవారం శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని వేర్ హౌస్ గోదామును బ్యాంక్ అధికారులు సిబ్బంది సమక్షంలో గోదాము శెట్టర్లు ఓపెన్ చేయించారు. అందులో ఉన్న దాన్యం గల రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఇప్పటికిప్పుడు దాన్యం ఖాళీ చేయమని ఆదేశిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతామని డిసెంబర్ వరకు గడువు ఇస్తే మద్దతు ధర లభిస్తుందని తహసిల్దార్ కు రైతులు లిఖితపూర్వకంగా తెలియజేశారు. క్రమం తప్పకుండా ధాన్యం పురుగు తుప్పు పట్టకుండా తగిన సస్యరక్షణ పద్ధతులు పాటిస్తూ ప్రతిరోజు వెంటిలేషన్ తగిలే విధంగా తెరిచి ఉంచాలని గడువు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళతానని రైతులకు తహసిల్దార్ సూచించారు.

# పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

### - మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన సత్యసాయి సేవా సమితి




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం వావిలపల్లి పేట ఏపీ మోడల్ స్కూల్ లో 94 మంది 10 వ తరగతి విద్యార్థులకు పొందూ రు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ ,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 10 వ తరగతి అన్నది ఉన్నత భవిష్యత్ కు పునాది వంటిదని ప్రతీ ఒక్క రూ కష్ట పడి చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఈ సందర్భంగా దున్న రాధా కృష్ణ విద్యార్థులకు సూచిం చారు. అనంతరం విద్యార్థు లకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. భగవాన్ సత్య సాయి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో సే వా సమితి సభ్యులు పాల్గొ న్నారు.

# పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత?

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

### యనమదల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం



**మార్చి 10 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.మంగళవారం చేజర్ల మండలం యనమదల గ్రామంలో చేజర్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ.8,53,631 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 742 కుటుంబాలకు 6.94 కోట్ల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించినట్లు చెప్పారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ వెంటనే బాధితుడు కొప్పర్తి శ్రీనుకి అరగంటలో ఫోన్ అందచేసిన ఎస్సై లక్ష్మికాంతం



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం(మార్చ్ ). ప్రజా జ్యోతి రిపోర్టర్ :** ఒమ్మంగి గ్రామంలో ఫోన్ పోగొట్టుకున్న కొప్పర్తి శ్రీను ఫోన్ చేసి స్థానిక ఎస్సై లక్ష్మికాంతంకి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగావెంటనే లొకేషన్ ట్రేస్ ద్వారా ఆధునిక సాంకేతక పరిజ్ఞానంతో వెంటనే ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించిన ఎస్సై లక్ష్మికాంతంబాధితుడు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా..కూడా వెంటనే స్పందించి ప్రత్యేక చొరవతో ఫోన్ ట్రేస్ చేసి బాధితుడికి ఫోన్ అప్పగించిన ఎస్సై లక్ష్మికాంతంను అభినందించిన ఒమ్మంగి గ్రామ ప్రజలు

# కొలువుతీరిన అభయ ఆంజనేయస్వామి నూతన పాలకమండలి

– ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల.




**మార్చి 10 డాక్టర్ల ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** నియోజవర్గ పరిధిలోని ప్రొద్దుటూరు పట్టణ పాతమార్కెట్ నందు ఉన్నటువంటి అభయ ఆంజనేయస్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని ఛైర్మన్ మోహన్ రెడ్డి ,8మంది పాలక మండలి సభ్యులతో ప్రమాణ స్వికరం చేయించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి. అనంతరం ఛైర్మన్,పాలకమండలి సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి,మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి,రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వియస్ ముక్తియార్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెంబరు బద్వేలి శ్రీనివాసులరెడ్డి,సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,యువనాయకుడు బచ్చల వీరప్రతాప్,నంద్యాల ఆనందభార్గవ రెడ్డి, శివాలయం ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి ఇవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజనుల భూముల ఆక్రమణపై 12.న విచారణ.

**ఎమ్మార్వో వెల్లడి. అనంతగిరి మండలం. మార్చి 10.ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరిసీతారామరాజుజిల్లా. అనంతగిరి మండలం. భీంపోలుపంచాయతీ నేరేడువలస గ్రామ రైతుల ఆక్రమణ.కబ్జా ప్రజా జ్యోతి దినపత్రికలో వెలువడిన కథనం మరియు రైతుల ఫిర్యాదు మేరకు. 12.వ తేదీ గురువారం నాడు నేరేడువలస గ్రామంలో విచారణ చేపట్టడం జరుగుతుందని అనంతగిరి ఎమ్మార్వో వెల్లడించారు విచారణకు సంబంధించిన అధికారులు. రైతులు స్థానిక పెద్దలు. ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని అధికారి అన్నారు విచారణ అనంతరం వాస్తవాలను తెలుసుకొనితదుపరి తీర్పు ఉంటుందని అన్నారు.

# ఇంటి పన్నుల వసూళ్లు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన - ఎంపీడీవో సుబ్బారెడ్డి



**దువ్వూరు, మార్చి 10 ( ప్రజా జ్యోతి ) :** మండలంలో ఇంటి పన్నుల వసూళ్లు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని దువ్వూరు మండల కేంద్రం గుడిపాడు ఇంటిపన్ను వసూళ్లను ఆయన మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇంటి పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్న గ్రామాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సిబ్బందిని సమీక్షించారు. ఇంటిపన్ను వసూళ్లలో అశ్రద్ధ వహించకుండా ఈనెల చివరి నాటికి ఆయా గ్రామాల్లో నూరుశాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి ఆదేశించారు. ఆయా గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్ల కోసం కార్యాచరణ ప్రకారం నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి పలువురు నివాసాల యజమానులను ప్రత్యక్షంగా కలుస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ప్రసాద్ రెడ్డి, సత్యవాణి, వెంకటేశ్వర్లు, శివ, శ్రీధర్, భాగ్య శ్రీ, మహేంద్ర రెడ్డి లు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్లలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం



**బాపట్ల మార్చి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాప ట్ల లోని యుపిహెచ్‌సి ఎస్.జి కాలనీ, యుపిహెచ్‌సి విబి కాల నీలలో కౌమార బాలికల కోసం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా డిఎంహెచ్వో డా. ఎస్. విజయమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కౌమార బాలికల ఆరోగ్య సంరక్షణకు ఈ టీకా ఎంతో అవసరమని పేర్కొన్నారు.అర్హులైన అన్ని బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకునేలా తల్లిదండ్రులు మరియు సమాజం సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ప్రోగ్రామ్ అధికారులు పాల్గొని టీకా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.

# స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని లెక్చర్ హాలులో ప్రభుత్వ సర్వజన ప్రధాన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా వారి అధ్యక్షతన నిర్వహించారు.




**మార్చ్ 10 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ సర్వజన ప్రధాన వైద్యశాలలో శస్త్ర చికిత్సలను లక్ష్యానికి అనుగుణంగా నిర్వహించుటకు అవసరమైన పరికరాలు కొనుగోలుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ సర్వజన ప్రధాన వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ హిమాన్ను శుక్ల ఆదేశించారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని లెక్చర్ హాలులో ప్రభుత్వ సర్వజన ప్రధాన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా వారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినికల్ మరియు నాన్ క్లినికల్ సంబంధిత విషయాలపై కూలంకుశంగా చర్చించారు. ప్రధానంగా ఆసుపత్రిలో నిర్వహించవలసిన మేజర్ సర్జరీల విషయంలో శాఖల వారీగా జనరల్ సర్జరీ, ఆర్థో, చెవి ముక్కు గొంతు, ఆంకాలజీ, గైనకాలజీ ఆప్తమాలజీ తదితర శాఖలపై చర్చించి లక్ష్యసాధనలో వెనుక ఉండుటకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరికరాలు కొనుగోలుకై ప్రతిపాదనలను డిప్యూటీ కలెక్టర్ మహేశ్వరరెడ్డి దృష్టికి తీసుకొని వచ్చి వారం రోజుల లోపల జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా ఫిజియోథెరపీ మరియు సైక్రియాటిక్ సంబంధించి పరికరాల కొనుగోలుకు హై ప్రయారిటీ ప్రకారం సూచించాలని సంబంధిత సిబ్బందిని ఆయన కోరారు. ఏపీ ఎం ఎస్ ఐ డి సి వారి ద్వారా ఐసీ యు లో ఉన్న బెడ్ల పరిస్థితులను తనిఖీ చేసి అవసరమైతే మరమ్మతులు చేయాలని లేనిచో కొత్తవి ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహించే సర్జరీల సంఖ్య పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. నాన్ క్లినికల్ విషయాలపై చర్చిస్తూ ప్రధానంగా రక్షణకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ప్రధాన గేటు వద్దనే అధిక సంఖ్యలో పేషెంట్ తో పాటు వచ్చే అటెండెంట్ లను తగ్గించాలని దానికి అనుగుణంగా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ సౌజన్యకు సూచించారు. మెయిన్ గేటు వద్ద నుండే జనాలను కంట్రోల్ చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే లోపల కూడా నియంత్రించవలసిన అవసరం ఉందని తగువిధంగా సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలలో రాత్రిపూట 9 గంటల తదుపరి చీకటి ఎక్కువగా ఆవరించి ఉంటుందని దానిని నివారించేందుకు రానున్న 15 రోజుల లోపల మంచి లైటింగును ఏర్పాటు చేసి రక్షణ కల్పించవలసిన అవసరం ఉందన్నారు. తదనగుణంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రి లోప ల అదనపు లైటింగ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పవర్ బ్యాక్–అప్ ను ఉంచాలని అన్నారు. ఆస్పత్రి లోపల టార్చిలతో కానీ మొబైల్ లైటింగ్ లను వాడడం జరగకూడదని ఆయన అన్నారు. అవసరమైన సిబ్బందిని ప్రత్యక్ష నియామకం ద్వారా కాకుండా సర్దుబాటు ద్వారా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో చెత్త నియంత్రణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తొలగించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ శాఖ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా కుక్కలు మరియు కోతులు విచ్చలవిడిగా తిరగకుండా నియంత్రించవలసిన అవసరం ఉందన్నారు. తొలుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి ఆస్పత్రులు అందిస్తున్న సేవలు మరియు సాధించిన ప్రగతి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రెవె న్యూ డివిజనల్ అధికారి అనూష, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పరిమళ, డాక్టర్ సుజాత, డిప్యూటీ కలెక్టర్ మహేశ్వర్ రెడ్డి వివిధ శాఖల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య హైస్కూల్‌లో మిన్నంటిన 'వార్షికోత్సవ' సంబరాలు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలి

సీఐ కన్నపరాజు,ఎంఆర్వో శ్రీనివాసరావు

ఘనంగా సాంస్కృతిక ప్రదర్శనలు.. అలరించిన విద్యార్థుల నృత్యాలు

పెద్ద సంఖ్యలో తరలివచ్చిన తల్లిదండ్రులు, ప్రముఖులు





**ఎటపాక, మార్చి 10 (ప్రజా జ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గల శ్రీ ఆదిత్య హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం సాయంత్రం కన్నులపండువగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలం, తల్లిదండ్రుల సందడితో కళకళలాడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు తహసీల్దార్ వి. శ్రీనివాసరావు, ఎంఈఓ–1 వి.వి. లక్ష్మీ నారాయణ, ఎంఈఓ–2 ఎస్. రాజు, ఎంపీడీవో ఎల్. విజయదత్ హాజరయ్యారు.

**క్రమశిక్షణే విజయానికి సోపానం:** ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక పఠనానికే పరిమితం కాకుండా, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే లక్ష్యశుద్ధి, కఠిన శ్రమ అవసరమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, విలువలపై పట్టు సాధించి దేశ కీర్తిని చాటాలని ఆకాంక్షించారు.

**నాణ్యమైన విద్య, క్రమశిక్షణే మా లక్ష్యం: కడియాల వెంకట్ :** శ్రీ ఆదిత్య హైస్కూల్ కరస్పాండెంట్ కడియాల వెంకట్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసమే తమ పాఠశాల ప్రధాన ధ్యేయమని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, ప్రతి ఏటా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ పాఠశాల పేరును నిలబెడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు:** అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు, సినీ గీతాలకు విద్యార్థులు వేసిన స్టెప్పులు సభికులను మైమరిపించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలి




–ఐఎఫ్ టి యు రాష్ట్రఉపాధ్యక్షులు కెవి రమణ పిలుపు–

**బుట్టాయగూడెం మార్చి 10(ప్రజాజ్యోతి):** కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని ఐఎఫ్ టి యు రాష్ట్రఉపాధ్యక్షులు కెవి రమణ అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 16న ఏలూరులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు పిలుపు నిచ్చింది. మంగళవారం మండలంలో కేఆర్ పురం గిరిజన కార్పొరేషన్ సివిల్ సప్లై హమాలీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు హామాలీలకు పని భద్రతతో కూడిన ఉపాధి హామీ చట్టం చేయాలని అన్నారు. వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ప్రమాద బీమా పెంచి అమలు చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న ఏలూరు జిల్లా లేబర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో వందలాది మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హమాలీ మేస్త్రి కత్తుల రాజేష్ మడకం రాజ్ కుమార్ ,కొర్స రవి వర్మ ,దేవరపల్లి రాజు ,పూనెం వెంకటరమణ ,ములెం నాగేంద్ర,పొడియం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చీడివలస లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్
- రైతుల భూములకు పూర్తి రక్షణ
- కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది
- ఎమ్మెల్యే కూన రవికుమార్



**బూర్జ ,ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం చీడివలస గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రెవెన్యూ శాఖలో అనేక లోపాలు జరిగాయని ,పాస్ పుస్తకాలపై కూడా రాజకీయ ప్రచారం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల భూముల హక్కులను స్పష్టంగా నమోదు చేసి వారికి పూర్తి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. రైతులు తమ భూములపై ఎలాంటి సందేహాలు లేకుండా స్పష్టమైన హక్కులతో సాగు చేసుకునేలా కొత్త పట్టాదారు పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. వీటివల్ల రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని ,గతంలో ఉన్న లోపాలను సరిచేయడం వల్ల ప్రభుత్వ పథకాలు రైతులకు నేరుగా అందుతాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ,రైతు అభివృద్దే కూటమి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ , నగరాల డైరెక్టర్ పిల్లా కన్నం నాయుడు ,టిడిపి మండల అధ్యక్షులు రాంజీ , స్తానిక నాయకులు , కార్యకర్తలు , అధికారులు ,రైతులు పాల్గొన్నారు

# చీరాల ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం

**బాపట్ల మార్చి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చీరాల టూ టౌన్ సీఐ బి. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వి. రాంబాబు, చీరాల సబ్‌డివిజన్ శక్తి బృందం ఎస్సై ఎ. హరిబాబు, కానిస్టేబుల్ కే. సుబ్బారావు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా శక్తి యాప్ గురించి వివరించి, అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈవ్‌టీజింగ్, బాల్యవివాహాలు వంటి సమస్యలను అరికట్టడంలో కూడా ఈ




యాప్ ఉపయోగపడుతుందని వివరించారు.విద్యార్థులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్ గురించి తెలియజేసి, ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వచ్చే ఫేక్ న్యూస్‌పై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.సమస్యలు ఎదురైనప్పుడు 100, 112, 181, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఫోక్సో చట్టం, మహిళల రక్షణ కోసం స్వీయరక్షణ పద్ధతులపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రాజా మహిళా జూనియర్ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## ప్రతి ఇంటిలోనూ రాజా కాన్వెంట్ విద్యార్థులు ఉంటారని వ్యాఖ్యానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 10::**కాన్వెంట్ అనే పదమే తెలియని రోజుల్లో విద్యను అందించిన రాజా కాన్వెంట్.46 సం,,లుగా గోకవరం పరిసర ప్రాంతాలలో అత్యంత ప్రజాదరణ కలిగిన విద్యాసంస్థ రాజా పబ్లిక్ స్కూల్.మాకు మాతృ భూమి ఎంతో రాజా కాన్వెంట్ కూడా అంతేనని ఎంతో గర్వంగా తెలిపిన గ్రామ ప్రజలు, 46 సంవత్సరాలుగా ఉన్నతమైన విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ రాజా పబ్లిక్ స్కూల్ యాజమాన్య సేవలు మరువలేనివి ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం నాడు గోకవరంలో శ్రీ రాజా మహిళా జూనియర్ కళాశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 1980లో 11 విద్యార్థులతో ప్రారంభమై ఈరోజు ఈరోజు 1500 మంది విద్యార్థులతో దిగ్విజయంగా ముందుకు సాగడానికి గల కారణం విద్యా సంస్థ అధినేత ప్రకాష్ రావుకు ధనాపేక్ష లేకపోవడమేనని ఎమ్మెల్యే అన్నారు. అందుకనే శ్రీ రాజా మహిళా జూనియర్ కళాశాలకు తనవంతు కృషిని





అందించడం జరుగుతుందన్నారు.46 సం,, లుగా కార్పొరేట్ విద్యా సంస్థను నడిపినప్పటికీ ఈ రోజు మహిళా కళాశాల కొరకు రెండు ఎకరాలు స్థలం కొరకు గ్రామ పెద్దలను ఆశ్రయించడం రాజా కాన్వెంట్ నిస్వార్థ సేవలకు నిదర్శనమని అన్నారు. గోకవరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతీ ఇంటిలోనూ రాజా కాన్వెంట్ విద్యార్థులు ఉంటారని, అప్పటి నుండి ఇప్పటి వరకూ అత్యుత్తమ విద్యను అందించడంలో రాజా కాన్వెంట్ కు ఎవరూ సాటిరారని అన్నారు. మాకు మాతృ భూమి ఎంతో రాజా కాన్వెంట్ కూడా అంతేనని గ్రామ ప్రజలుఎంతో గర్వంగా తెలిపారు. రాజా కాన్వెంట్ లో చదివిన విద్యార్థులు డాక్టర్లగాను, ఇంజినీర్ల గాను, వ్యాపార వేత్తలగాను, రాజకీయంగా అగ్రగామిగా వెలుగొందుతున్నారని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత శ్రీనివాసరావు,జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మంగరౌతు రామకృష్ణ, గోకవరం మాజీ సొసైట్ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, మాజీ జడ్పీటీసీ పాలూరి బోసిబాబు, సర్పంచ్ కొమరం శ్రావణి,బత్తుల సత్తిబాబు, మండిగ గంగాధర్, గళ్ళ రాము,కోటా సూరిబాబు, ఆచంట రాజు, పాలాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పునరుద్ధరణ పనుల కోసం రూ.2.50 కోట్ల నిధులు

## మండలం అభివృద్ధి చెందాలంటే కూటమీ ప్రభుత్వం తోనే సాధ్యం

## -మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు.



**నందవరం మార్చ్ 10 (ప్రజా జ్యోతి ):** ముగతి – నాగలదిన్నె రోడ్డు పునరుద్ధరణకు నిధులు మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరింది.ముగతి నుంచి నాగలదిన్నె వరకు పాడైన రోడ్డు పునరుద్ధరణ పనుల కోసం రూ.2.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు పరిపాలన అనుమతులు లభించినట్లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, ఈరన్న గౌడ్ రైస్ మిల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దేశాయ్ మాధవరావు స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధిలో శూన్యం, నాడు కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు, పెన్షన్, గ్యాస్, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, సూపర్ సెక్స్ పథకాలు సూపర్ హిట్ అన్నారు. ముగతి నుండి నాగలదిన్నె డబల్ రోడ్డు పనులకు త్వరలోనే పనులు ఎమ్మెల్యే బీవీ చేతుల మీదుగా రోడ్డు పనులను ప్రారంభిస్తున్నారని అందుకు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే బీవీ చూపిస్తున్న చొరవ అభినందనీయమని అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మాజీ మంత్రి బి.వి మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు అలాగే అదే బాటలో తనయుడు అభివృద్ధి పదంలోదూసుకుపోతున్నారన్నారు. ఈ రోడ్డు పనులలో నందవరం గ్రామంలో నుండి జరుగుతున్నాయి అందుకు గ్రామ ప్రజలు సహకరించాలి ఈ రోడ్డు పనులు వల్ల గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గజేంద్ర రెడ్డి బ్రహ్మానంద రెడ్డి, వెంకటేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు కార్యక్రమం.





**చాగలమర్రి , మార్చి 10( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలంలోని రైతులందరికీ విజ్ఞప్తి చేయడమేమనగా రబీ పంట కాలానికి సంబంధించి 14853 మంది రైతులు 39564 ఎకరాలలో వివిధ పంటలు సాగుకు సంబంధించి ఈ పంట నమోదు చేయడం జరిగింది. మండలంలోని ప్రతీ రైతు సేవ కేంద్రం నందు ఈ పంట నమోదు ముసాయిదా జాబితాను ఈ నెల 09 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుంది. కనుక రైతులందరూ ఈ పంట నమోదు నందు రైతు పేరు, పంట రకం, సాగు పద్ధతిలో ఏవైనా తప్పిదాలు ఉంటే సరిచేసుకోవడానికి ఈ నెల 14 తేదీ లోపు సంబంధిత రైతు సేవ కేంద్రం నందు గ్రీవెన్స్ ఇచ్చి సరిచేసుకోగలరని కోరడమైనది. ఈ పంట నమోదు పంట బీమా, మార్కెట్ యార్డు నందు పంట కొనుగోలు వంటి ప్రతీ ప్రభుత్వ పథకానికి ముఖ్యమైనది. కనుక ఈ పంట నమోదులో ఈ నెల 15 తేదీ తరువాత ఎటువంటి మార్పులు చేయడానికి వీలు పడదని కనుక రైతులందరూ ఈ విషయం గమనించగలరని మండల వ్యవసాయ అధికారి తెలియజేయడమైనది.

# శ్రీ కోదండ రాముని చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

## -దాస ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు కృషి

## --ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ



**కాకినాడ జిల్లా మార్చి 10( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** శ్రీ కోదండ రాముని ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త,బిల్డర్,గొప్ప ఆధ్యాత్మికవేత్త సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ అన్నారు.కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రాముని ఆలయంలో నిర్వహిస్తున్న సప్త సప్తాహ మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కోదండ రాముని దర్శించుకోవడమే కాకుండా,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ కోదండ రాముని ఆలయానికి విచ్చేసిన సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మకు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలనే ఉద్దేశ్యంతో ఆలయ కమిటీ సభ్యులు సుమారు 49 వారాల పాటు సప్త సప్తాహ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఆ కోదండ రాముని ఆశీస్సులు ప్రజలందరిపైనా ఎల్లవేళలా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోదండ రాముని ఆలయం చెంతనే ఉన్న 130 సంవత్సరాల చరిత్ర గల శ్రీ దాస ఆంజనేయ స్వామి పురాతన ఆలయాన్ని సుధాకర శ్రీ వినాయక వర్మ సందర్శించి స్వామివారిని దర్శించికున్నారు.ఈ సందర్భంగా ఆలయం శిథిలస్థితికి చేరుకోవడం గమనించారు.దీంతో సుధాకర శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ 130 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన దాస ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.దీంతో యల్లపు నరసరావు కుటుంబీకులు సుధాకర్ శ్రీ వినాయక వర్మ తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జగపతినగరం గ్రామస్తులు పాల్గొని సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మను అభినందించారు.

# మాంస పరిశోధనా సంస్థ పశు వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు



**మార్చి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పశు వైద్య కళాశాల ప్రొద్దుటూరు నందు పశు పోషణ విభాగం అలాగే జాతీయ మాంస పరిశోధన సంస్థ, హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు అయిన మంగళవారం పాడి పశువుల పోషణలో తక్కువ ఖర్చుతో దాణా ఎలా తయారు చేసుకోవాలి ? మరియు బాదంపాలు పన్నీరు వంటి పాల ఉత్పత్తులను రైతుల తో తయారు చేయించి వాటిపై అవగాహనను కల్పించారు మరియు వేసవిలో పశుగ్రాస కొరతను ఎలా అధిగమించాలి మరియు పశువులలో వచ్చే వివిధ రకాల వ్యాధులు వాటి చికిత్స లక్షణాలు నివారణ ముఖ్యంగా పొదుగు వాపు వ్యాధిని నివారించకపోతే చికిత్సకు పెట్టే ఖర్చు ఎక్కువై పాడి పరిశ్రమ ఆర్థిక భారంగా అయ్యే అవకాశం ఉందని రైతులకు తెలియజేసి వాటిపై సమగ్ర వివరాలను అందించారు మరియు ఏడాదికి ఒక దూడ పొందేలాగా పునరుత్పత్తి అంశాలలో మెలకువలను కళాశాలలోని అధ్యాపక బృందం అందించడం జరిగినదని కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ రాజ కిషోర్ తెలిపారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం HPV వ్యాక్సిన్ కార్యక్రమం.




**మార్చి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరాముల పేట నందు హెచ్ పి వి వాక్సిన్ గురించి అవగాహన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా గీత మాట్లాడుతూ 12 వ తేది అనగా గురు వారం నుండి హెచ్ పి వి వాక్సిన్ ప్రారంభిస్తున్నామని, మహిళల ఆరోగ్యాన్ని రక్షించడం మరియు గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడం లక్ష్యంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వంప్రారంభించిందని ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడం ప్రధాన ఉద్దేశం అని, హెచ్ పి వి అనేది సాధారణంగా కనిపించే వైరస్‌ల సమూహం అని, ఈ వైరస్‌లో కొన్ని రకాల వల్ల గర్భాశయ క్యాన్సర్ సహా ఇతర క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని ఈ వైరస్‌కు వ్యతిరేకంగా ఇచ్చే హెచ్ పి వి వ్యాక్సిన్ క్యాన్సర్‌కు దారితీసే సంక్రమణలను తగ్గించడంలో ఎంతో ప్రభావవంతంగా ఉంటుందని, భారతదేశంలో మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించబడిందని, ప్రతి సంవత్సరం వేలాది మహిళలు ఈ వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని అందువల్ల చిన్న వయస్సులోనే హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత ముఖ్యమని, ఈ కార్యక్రమం కింద ముఖ్యంగా 14--15 సంవత్సరాల బాలికలకు ఉచితంగా ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రతి మంగళవారం మరియు గురువారం ఈ టీకా వేస్తారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించి ఈ వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా భరత్ నారాయణ, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్స్ లో రక్త పరీక్షలు అందించాలని మెడికల్ అధికారికి డివైఎఫ్ఐ వినతి

## అర్బన్ సెంటర్లో నిరుపయోగంగా ఉన్న లక్షలు విలువలు చేసే పరికరాలను అందుబాటు లోకి తేవాలి




**గుంతకల్లు మార్చి 10 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్స్ లో రక్త పరీక్షలు చెయ్యాలని కోరుతూ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. గంగాధర్ కిడివైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్ర బాబు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని అర్బన్ సెంటర్స్ లో ఈ మధ్య కాలంలో రోజు వారీ ఓపి దాదాపు 100 వరకు పెరిగింది. అయితే కొన్ని రకాల రక్త పరీక్షలు చేయించు కోవా ల్సిన ఉంటే బయట ల్యాబ్ సెంటర్స్ కి వెళ్ళి చేయిం చుకో వాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని ద్వారా వైద్యం చేయిం చుకోవడానికి రెండు రోజులు సమయం పడుతుంది మరియు కొంతమంది ఆర్థిక స్థోమత లేక రక్తపరీక్షలు చేయించుకోకుండా మెడిసిన్ మాత్రమే రాయించుకొని ఉండే పరిస్థితి కనపడుతుంది. అయి తే అర్బన్ సెంటర్స్ లో ల్యాబ్ సంబంధించిన పరికరాలు లేవా అంటే లక్షల విలువ చేస్తే పరిక రాలు నిరుపయంగా ఉన్నాయి. అందుకని వాటిని వినియోగం లోకి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అలాగే రోగు లకు సరిపడే అన్ని రకాల మెడిసిన్ అందుబాటులో ఉంచాలని డివైఎఫ్ఐ యువజన సంఘం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వంశీ,పవన్,దాదు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి స్ఫూర్తితో మహిళా వివక్షపై పోరాడదాం - జెవివి




**మార్చి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** సావిత్రీబాయి స్ఫూర్తితో మహిళా వివక్షపై పోరాడదామని జనవిజ్ఞాన వేదిక నాయకులు డా. జయసత్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో "నేనూ.. సావిత్రీబాయిని" పుస్తకావిష్కరణ సభకు మురళీగుప్త అధ్యక్షత వహించారు. డా. జయసత్య మాట్లాడుతూ బాలికా విద్య కోసం ఎన్నో అవమానాలు ఎదుర్కొని వారి కోసం 1848 లో ఎనిమిది మందితో తొలి మహిళా పాఠశాలను స్థాపించారు. బాల్యవివాహాలను వ్యతిరేకించిందని అన్నారు. జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్లకు రావడానికి వేతనాలు కూడా ఇచ్చి వారికి విద్య నేర్పించింది. అజ్ఞానమనే శత్రువును పారద్రోలాలని పిలుపునిచ్చారు. భర్త జ్యోతిరావ్ పూలే చనిపోయిన తర్వాత కర్మకాండలను సావిత్రీబాయి చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆమె చేసిన కృషి వల్లే మహిళలు ముందంజలో ఉన్నారు. పిల్లల మెదళ్లలో పురుషాధిక్య సమాజాన్ని ఎక్కిస్తున్న పాఠ్యాంశాలను తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు సునీత, రచయిత జింకా సుబ్రమణ్యం, గౌరవ సలహాదారులు గోపీనాథ్ రెడ్డి, డా. మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, చెకుముకి కన్వీనర్ రవి బాబు, నరేష్, ఆరవేటి చంద్రశేఖర్, కరిముల్లా, శిరీష, చిన్న వెంకటయ్య, గురుశేఖర్ రెడ్డి, లెక్చరర్ లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొడియం గ్రామంలో పి.ఎం కిసాన్ యోజన నమోదు కార్యక్రమం

**రైతులకు ఈ నెల 11న ప్రత్యేక నమోదు శిబిరం**

**ఆధార్, పాసుపుస్తకంతో హాజరు కావాలని అధికారుల సూచన**




**మార్చి 10 ప్రజా జ్యోతి మైలవరం :** దొడియం గ్రామం రైతులందరికీ విజ్ఞప్తి చేయడమేమనగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పొలం కలిగిన ప్రతీ రైతు 11 అంకెల యూనిక్ ఐడి నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని తెలియజేయు చున్నాము. ఈ యూనిక్ ఐడి ఉన్న రైతుల కు మాత్రమే పి. ఎం. కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు ఇతర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే అవకాశం ఉన్నది. కనుక రైతులు తమ పొలం ఉన్న రైతు సేవ కేంద్రం నందు సంప్రదించి మార్చి 13 తేదీ లోపు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది. 11 అంకెల యూనిక్ ఐడి నమోదు కొరకు అవసరమైన పత్రాలు : ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్. ఇప్పటివరకు గ్రామం నందు 226 మంది రైతులు 11 అంకెల యూనిక్ ఐడీనీ నమోదు చేసుకున్నారు. మార్చి 13 తేదీ లోపు నమోదు చేసుకొనకపోతే పథకాల లబ్ధి ఆగిపోవచ్చు. కనుక రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం నందు చేయించుకోవాలని కోరడమైనది.ఇట్లుగ్రామం వ్యవసాయాధికారి ధోడియం .

# ప్రభుత్వ బడిలో విద్యార్థుల ను చేర్పిద్దాం ఊరి బడిని కాపాడుకుందాం

**అయినవిల్లి యు టి ఎఫ్**



**అయినవిల్లి, ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని యు టి ఎఫ్ అయినవిల్లి మండల శాఖ ఆధ్వర్యంలో "ప్రభుత్వ బడిలో విద్యార్థుల ను చేర్పిద్దాం ఊరి బడిని కాపాడిదుదాం"కార్యమాన్ని రాష్ట్ర యు టి ఎఫ్ ఇచ్చిన పిలుపును అందుకొని మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల నేదునూరు పెదపేట నందు గల అవసప్రాంతం నందు నిర్వహించడం జరిగింది. పాఠాలను అర్థమయ్యే రీతిలో సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన బోధన, ఉచిత విద్య తో పాటు యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందించడం మరియు ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలను వ్యక్తిగతంగా తీర్చిదిద్దడంతో బాటు సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా మార్చే సదవకాశం కేవలం ప్రభుత్వ బడితోనే సాధ్యం అని తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పదకొండు మంది పిల్లలను స్థానిక మోడల్ ప్రైమరీ స్కూల్ లో జాయిన్ చేయడం జరిగినది.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. మురుగేశ్వరరావుజిల్లా ఖీఔా డైరెక్టర్ శ్రీనివాసరావు మండల అధ్యక్షులు టి బి ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శి బి.సందీప్ అసోసియేట్ అధ్యక్షులుఎమ్ ఎన్ ఎస్ కిరణ్ బాబు ఆర్థిక కార్యదర్శి ఎమ్ కిరణ్ తేజపాఠశాల ప్రధానోపాధ్యాయులుఎన్ నాగేశ్వరరావు, కె. పుల్లేశ్వర రావు, కె ఎస్ వి డి రమణ, ఎం. ఎన్. వి భాస్కర్, ఎం. రామ కృష్ణ, కె. సతీష్, జి సూరి బాబు, వి ఎన్ ఎస్ వి ప్రసాద్, కె గణేష్ ఉపాధ్యాయులు యు టి ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేయనున్న శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట ప్రజాజ్యోతి :** డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మెయిన్ రోడ్ ఆనుకుని ఎడ్ల బజార్ పక్కన ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ కు నేడు పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేయనున్నారు.ఈ కార్యక్రమానికి మాచవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నాగాబత్తుల శాంత కుమారి సుబ్బారావు, మరియు స్థానిక కూటమి నాయకులు పాల్గొంటున్నారు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గూడాల ఫణి, రమణం రాము లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు!



**మార్చి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం మండలం కోగటం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు.వారి వద్ద నుండి 422 మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్న పోలీసులు.కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపిన సిఐ మోహన్, ఎస్సై విద్యాసాగర్ ,వారి సిబ్బంది.

# జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బార్లపూడి క్రాంతి



**కాకినాడ జిల్లా మార్చి 10( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలంలోని లంపకలోవ గ్రామంలో పంది సునీల్ కుమార్(చీ=×)గృహ ప్రాంగణంలో జనసేన పార్టీ కార్యకర్తలకు ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహ కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకురాలు బార్లపూడి క్రాంతి మాట్లాడుతూ జనసేన కార్యకర్తల సంక్షేమం కోసం ఉద్దేశించిన ఉద్యమి సభ్యత్వం ప్రతి కార్యకర్తకు ఒక భరోసాగా కొండంతా అండగా నిలుస్తుంది అని పేర్కొన్నారు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా కార్యకర్తలు సామాజిక మరియు ఆర్థిక బద్ధకం దృష్టిలో ఉంచుకొని ఈ సభ్యత్వాలను అందిస్తున్నట్లు ఆమె వివరించారు కష్టకాలంలో వెన్నంటే నిలిచే ఈ సభ్యత్వం సామాజిక బాధ్యతతో కూడిన ఆర్థిక భాద సంకల్పిస్తుంది జనసైనికుడు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇచ్చారు ఈ కార్యక్రమంలో పంది వీరరాఘవలు, మేకల మాధవ్, మేకల నాగు (చీ=×) సూర్మిడి సురేష్, బోసురాజు, పంది శివరామ్, కొప్పన విజయ్, సత్యంశెట్టి రాజేష్ ల, ఉలవల నాని, సిద్ధ శివ,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా బాపట్లలో ఘనంగా ఇఫ్తార్ విందు

**ముస్లిం సోదరులతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



**బాపట్ల మార్చి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బాపట్ల పట్టణంలోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి ఉపవాస విరమణ చేశారు. కార్యక్రమంలో ఆయన స్వయంగా భోజనాలను వడ్డిస్తూ వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, త్యాగం, దాతృత్వానికి ప్రతీక అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించడమే సమాజానికి బలం అని పేర్కొన్నారు.వేగేశన ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా బాపట్ల నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందుతోంది. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో బాపట్లతో పాటు కర్లపాలెం మండలంలో కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలంలో చందోలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఇఫ్తార్ విందులను నిర్వహించడం ఈ ఫౌండేషన్ సంప్రదాయంగా కొనసాగిస్తోంది.ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే సేవలను ప్రశంసిస్తూ, ఆయన ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి కొండంత అండ..!

**కడపలో భారీగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి.**



**మార్చి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మానవీయ కోణంలో ఒక భారీ కార్యక్రమం జరిగింది. అనారోగ్య సమస్యలతో పోరాడి, భారీ వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 82 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ. 79,79,695 విలువైన చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తోంది. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఈ ఆర్థిక సాయం ఒక గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. గతంలో వైద్యం కోసం చేసిన అప్పుల నుండి ఈ నిధులు బాధితులకు ఉపశమనం కలిగిస్తాయని, కష్టకాలంలో ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ కష్టాన్ని గుర్తించి ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యులు డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి కి సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మార్చి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మంగళవారం స్థానిక జమ్మలమడుగు రోడ్డు లోని స్వరూప్ ఐ హాస్పిటల్ ప్రాంగణంలో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అఫ్లియేషన్ హాస్పిటల్ కు 3వ సారి దక్కడం పట్ల డాక్టర్ స్వరూప్ కు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పాల్గొన్న డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఏబిహెచ్ సర్టిఫికేట్ 3 సార్లు డాక్టర్ స్వరూప్ హాస్పిటల్ కు దక్కడం ఆనందకరమన్మారు. నాణ్యమైన వైద్య సేవలు స్వరూప్ హాస్పిటల్ లో అందుబాటులో వున్నాయన్నారు. 25 సంవత్సరాల క్రితమే ఫ్యాకో సర్జన్ సేవలు ప్రొద్దుటూరు కు అందుబాటులోకి తేవడం ఆనందకరమన్నారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ప్రపంచంలోని ప్రముఖ నేత్ర వైద్యులలో ఒకరు డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి అని, ఎన్ఏబిహెచ్ అప్లియేషన్ 3 సార్లు రావడం ఆనందకరమన్నారు. అధునాతన పరికరాలతో నేత్ర వైద్యం అందించడం అభినందనీయమన్నారు. 3 తరాలుగా దాదాపు 5 మంది నేత్ర వైద్యులు ప్రొద్దుటూరు లో ఒకే కుటుంబం నుండి సేవ చేయడం ఆనందకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి వారిని గుర్తించాలని, భవిష్యత్తు నేత్ర వైద్యులను తయారు చేయడంలో ఇటువంటి వారిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమకు 3 వ సారి ఈ అప్లియేషన్ రావడం ఆనందకరమన్నారు. ఈ అప్లియేషన్ కోసం సిబ్బంది సహకారం మరువలేనిదని, రోగి భద్రతకు ప్రాధాన్యత, ప్రభుత్వ నిబంధనలు పాటించడం, రికార్డు ల మెయింటెనెన్స్, రోగులకు సమాచారమిచ్చే విధానం, సిబ్బంది తో వ్యవహరించే తీరు పలు అంశాలు పరిశీలించి అందిస్తారని వివరించారు. అనంతరం ఒంటేరు, డాక్టర్ వరుణ్, డాక్టర్ స్వరూప్ బంధుమిత్రులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.వి. ధీరజ్ రెడ్డి, రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ రవి శంకర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు అంకాల్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిమిషాల్లోనే పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అందజేసిన ఎస్సై లక్ష్మికాంతం



**కాకినాడ మార్చి 10 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఈస్ట్ గోదావరి జిల్లా ప్రత్తి పాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన కొప్పర్తి శ్రీను తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న విషయం తెలియడంతో స్థానిక ఎస్సై లక్ష్మికాంతంకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎస్సై లక్ష్మికాంతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఫోన్ లొకేషన్‌ను ట్రేస్ చేసి, కొద్దిసేపట్లోనే ఫోన్‌ను గుర్తించి బాధితుడికి తిరిగి అప్పగించారు.ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ప్రత్యేక చొరవతో మొబైల్‌ను ట్రేస్ చేసి అప్పగించిన ఎస్సై లక్ష్మికాంతం సేవలను ఒమ్మంగి గ్రామ ప్రజలు అభినందించారు.

# పంచాయతీ కార్యదర్శుల కొరత




**దువ్వూరు,మార్చి 10 ( ప్రజా జ్యోతి )** గ్రామీణ ప్రాంతాల పాలనలో కీలకపాత్ర పోషించే పంచాయతీ కార్యదర్శుల కొరత మండలంలో వేధిస్తోంది. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ పథకాల అమలు, పన్నుల వసూలు,రికార్డులు, గ్రామసభల నిర్వహణ వంటి బాధ్యతలు ప్రధానంగా కార్యదర్శులపైనే ఉంటాయి. అయితే పంచాయతీ కార్యాలయాల్లో అవసర మైన స్థాయిలో నియమకాలు జరుగక పోవడంతో గ్రామాలలో పాలన సక్రమంగా సాగడం లేదని ప్రజలు వాపోతున్నారు.మండలంలో 23 పంచాయతీలకు గుడిపాడు, యర్రబల్లె, దువ్వూరు, నేలటూరు, బయనపల్లె, కానగూడూరు, చిన్న సింగనపల్లె గ్రామ పంచాయతీలలో ఇంచార్జ్ పాలన నడుస్తోంది.ప్రస్తుతం ఒక్కొక్క కార్యదర్శి తను పనిచేస్తున్న పంచాయతీతో పాటు అదనంగా మరో పంచాయతీ బాధ్యతలు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా పంచాయతీల్లో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయా పంచాయతీల ప్రజలు వాపోతున్నారు.ఇటీవల ఆన్లైన్ విధానం, డిజిటల్ నమోదు ప్రక్రియ, ఇంటి పన్నులు, సర్వేలు పెరగడంతో కార్యదర్శులపై సాంకేతిక ఒత్తిడి పెరిగింది. గ్రామీణాభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ బలపడాలంటే కార్యదర్శుల కొరతను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయా గ్రామప్రజలు కోరుతున్నారు.

# రైతులకు ప్రమాద భీమా చెక్కులు అందజేత



**తాళ్లపూడి ,మార్చి 10 ,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం పెద్దేవం మరియు సూరయ్యపేట గ్రామాల్లో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పాడే గేదెలకు సంబంధించి ఏపీఈపీడీసీఎల్ ద్వారా మంజూరు కాబడిన ప్రమాద భీమా చెక్కులను వాటి యజమానులైన రైతులు అడ్డా చిన్నారాములు రూ. 300000/- దాసరి సుబ్బారావు రూ. 80,000/-వానిమిరెడ్డి దుర్గా ప్రసాద్ రూ. 80,000/- విలువ చేసే ప్రమాద భీమా చెక్కులను మంగళవారం నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి , ఏఎంసి నాదెళ్ల శ్రీరామ్ , టిడిపి మండల అధ్యక్షుడుసిద్దా దుర్గాప్రసాద్ , టిడిపి సీనియర్ నాయకులు కొటారు వెంకట్రావు , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు ఏడి మరియు ఏఈ,బోడపాటి గంగరాజు , కోడి శంకరం , బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ , తిగిరిపల్లి కనకరత్నం , బట్టు రమేష్ , బూరయ్య , బట్టు రమేష్ , ఎన్. శ్రీను , అన్నమరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు

# కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

కూటూరు పంచాయతీ కార్యాలయం వద్ద అర్హుల విన్నపం



**కూనవరం, మార్చి 10 (ప్రజా జ్యోతి):** కూనవరం మండలంలోని కూటూరు గ్రామ పంచాయతీ పరిధిలో కొత్త పెన్షన్ల మంజూరు కోరుతూ అర్హులైన వృద్ధులు, వితంతువులు మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద వినతి పత్రాలు అందజేశారు. ముల్లూరు గ్రామానికి చెందిన పలువురు అర్హులు వెల్ఫేర్ అసిస్టెంట్‌ను కలిసి తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నామని, అర్హత ఉన్నప్పటికీ తమకు ఇంకా మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం స్పందించి, వెంటనే కొత్త పెన్షన్లను మంజూరు చేసి తమను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరుపేదలకు పింఛనే ప్రధాన జీవనాధారమని, ఈ విషయంలో జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల నాగేశ్వరావు, కట్టం ప్రభాకర్, పైదా రాముడు, బెల్లంకొండ దాసు, గొర్రె వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కారం దారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంతపాకలు సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి

దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**చింతూరు. మార్చి10ప్రజాజ్యోతి :** చింతూరు సంతపాకల సమీపంలో ఉన్నచిన్న తరహా అటవీ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రం వరండాలో ఎవరో ఒక గుర్తు తెలియని మగ ఆసామి చనిపోయి ఉన్నట్లు వీఆర్వో చింతూరు వారికి ఫోన్లో సమాచారం అందగా వెంటనే వీఆర్వో వారి పంచాయితీ గుమస్తా గారు చింతూరు మహిళా పోలీస్ తాటి విజయ ప్రదేశమునకు వెళ్ళగా అక్కడ వరండాలో ఎవరో గుర్తుతెలియని ఊరు పేరు తెలియని సుమారు వయస్సు 55 నుండి 60 సంవత్సరాలు గల మగ ఆసామి సవము ఉండగా చుట్టుపక్కల వారిని వివరములు అడుగగా అతడు సంవత్సర కాలం నుండి ఇక్కడే ఉంటూ చుట్టుపక్కల ఇళ్ల వద్ద భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నట్లు అతని పేరు తెలియనట్లు చెప్పినారు. అతని ఒంటిపై నీలం మరియు తెలుగు రంగు గల నుండి లేత కాషాయం రంగు లుంగీ పంచె ఉండి పాత చిరిగిపోయిన రగ్గులు ఉన్నవి చేతి సంచిలో టీబీ వ్యాధికి సంబంధించిన టాబ్లెట్లు, చింతూరు హాస్పిటల్కు చెందిన ఓపి టికెట్ ఉన్నది. చిరునామా దేవరపల్లి ఈస్ట్ గోదావరి జిల్లా అని రాసి ఉన్నది వీఆర్వో గారికి ఇచ్చిన రిపోర్టుపై చింతూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# సారు మా స్థలాలు మాకు ఇప్పించండి

ప్రజా దర్బార్ లో పిర్యాదు చేసిన బాధితులు



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 10) :** అనంతపురం రూరల్ పరిధిలో ఉప్పరపల్లి పొలం గ్రామకంట భూమి సర్వేనెంబర్ 194/8 లో 12 ఎకరాల 5 సెంట్లు గల భూమిలో వివిధ ప్రాంతాల నుండి అనంతపురం నగరానికి వలస వచ్చి జీవనం చేస్తున్న పేదలమైన మేము ఇంటి బాడుగలు కట్టలేక గుడిసెలు వేసుకొని జీవిస్తున్నాం. ప్రభుత్వం గ్రామకంట భూమిని వంక పోరంబోకు అని చెబుతూ మమ్ములను ఖాళీ చేయాలని చాలా రకాలుగా ఇబ్బందులకు గురిచేసి మాపై కేసులు పెడుతున్నారు. అందుకు మేము ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాము. హైకోర్టు నందు 83 మందికి స్టేటస్కో ఇవ్వడం జరిగింది. ఇంకా 150 మంది పేర్లు రావాల్సి ఉంది. కానీ మా గుడిసెలను కొంతమంది మహిళలు సెటస్కోలో ఉన్న వారిని బయటకు తరిమేసి కొత్త వాళ్లను మా కొట్టాలలోకి తీసుకువచ్చి సెట్ లో ఉన్న కొట్టాలలో కొత్తవారికి వసతి కల్పించారు . అలాగే కొంతమంది మహిళలు స్టేటస్కోలో ఉన్న వారిపై దాడులు చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా తహసీల్దారు, ఆర్డీవో మరియు ఇటుకులపల్లి పోలీసులు కూడా మౌనం పాటించడం వెనుక ఏ పాలకుల ప్రమేయం ఉందో మాకు తెలియడం లేదని వాపోయారు. దయచేసి కోర్టు ఆర్డర్ ని ఉల్లంఘించకుండా ఏదైతే హైకోర్టు నుండి 83 మందికి స్టేటస్కో వచ్చిందో వారిని మాత్రమే కొట్టాలలో ఉంచి స్టేటస్కోలో లేని వారిని బయటకు పంపించాలని కోరుతున్నాము అని స్టేటస్కోలో ఉన్నటువంటి బాధితులు సి రామాంజినేయులు, కె రామాంజినమ్మ, ఎం లక్ష్మీనారాయణ, సి వన్నూరమ్మ , ఆర్ మంజుల, డి వహీదా సోమవారం ప్రజా దర్బార్ లో జిల్లా రెవెన్యూ అధికారి మలోలాకు వినతి పత్రం అందజేశారు.

# మురికి నీరుకు, దిక్కు లేదు





**దువ్వూరు,మార్చి 10 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో డ్రైనేజి వ్యవస్థ చాలా అధ్వానంగా తయారైంది. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డ్రైనేజీ నిండి మురికి నీరు రోడ్డు మీద ప్రవహిస్తున్నాయి. దువ్వూరు పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ వివరణ కోరగా ఆర్ అ బి అధికారులు రోడ్డు హద్దులు చూపెడితె, అక్కడ నుంచి మేము డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయటానికి వీలు ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉంటే మండల కేంద్రంలోని దర్గా వీధిలో డ్రైనేజి వ్యవస్థ చాలా ఆధ్వానంగా మారి వ్యర్థాలు పేరుక పోయి దిగువకు మురుగు పారడం లేదని మురుగు కాల్వల్లో చెత్త చెదారం పేరుకపోయి నీరు ప్రవహించక, దుర్వాసన వేద జల్లుతుంది. వీధి వాసులు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దీ రోజుల పోతే మురుగునీరు రోడ్డు పైకి ప్రవహించే అవకాశం వుంది. దోమలు ఉత్పత్తి పెరిగి రోగాల బారిన పడుతున్నామని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాల్వలు వృద్ధాలతో నిండి ఆధ్వాన్నంగా తయారైయ్యాయి. గ్రాము పంచాయతీ సిబ్బంది కాలువలను సక్రమంగా శుభ్రం చెయకపోవడంతో వ్యర్థాలు నిండి మురుగునీరు ప్రవహించడంలేదని వీధి ప్రజలు ఆవేధన చెందుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకొని వ్యర్థాలను తొలగించి మురుకినీరు ప్రవహించేల చూడాలని వీధి ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజి వ్యవస్థ ప్రక్కనే అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాల ఉండడం గమనార్హం.

# ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

కరపత్రాలు విడుదల చేసిన ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు



**రాయచోటి మార్చి 10 ప్రజా జ్యోతి :** మార్చి 16,17,18 తేదీలలో రాజమండ్రి లో జరుగుతున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం రాయచోటి లో కరపత్రాలు ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రతి నెల 5వ తారీఖు లోపల కార్మిక చట్టాల మేరకు, కార్మికుడికి సకాలంలో వేతనాలు అందలేదని ఆరోపించారు. కేంద్రం నిధుల వరద వస్తుందంటూ,వచ్చిందంటూ ప్రచారాలు చేయడం తప్ప ,విడుదలైన గ్రాండ్స్ను లోకల్ బడ్జెట్లో ఖర్చు చేయలేని పరిస్థితిలో నేటి మున్సిపల్ వ్యవస్థ ఉన్నదని ఆరోపించారు. గతంలో రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో కమీషనర్లే నేరుగా కార్మికులను పనుల్లోకి తీసుకొనే సాంప్రదాయం ఉండేదన్నారు. నేడు రిక్రూట్మెంట్ కమిటీ పేరుతో కార్మికుల పేర్ల నమోదు తీవ్ర జాప్యం చేస్తూ ప్రజలకు అందించే పారిశుద్ధ్య సేవలను కూటమి ప్రభుత్వం ఆటంకంకలిగిస్తోందన్నారు. అన్నమయ్య జిల్లాలోని మున్సిపాలిటీలలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేశవరావు, వెంకటేష్, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 10 వ తేదీ లోపల హాస్టల్‌లు, స్కూల్స్, కళాశాలలో అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి :** సంగారెడ్డి నియోజకవర్గం లోని ప్రభుత్వ గర్ల్స్ ,బాయ్స్ హాస్టళ్లు, హై స్కూల్ లు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల లో బాత్ రూమ్ లు, అదనపు గదులు, స్వంత భవనాలు, మంచి నీటి వసతుల కల్పన కోసం కలెక్టర్ ప్రావీణ్య, నిర్మల, జగ్గారెడ్డి రివ్యూ సమావేశం నిర్వహించారు, ఏప్రిల్ 10 వ తేదీ లోపల హాస్టల్ లు, స్కూల్స్, కళాశాలలో అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల కల్పన కోసం 60 శాతం పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో పాటు 40 శాతం నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకువస్తామని జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు. కలెక్టర్ రివ్యూ సమావేశం లో పాల్గొన్న సిపిఒ, బిసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, అన్ని జూనియర్ , డిగ్రీ కలశాల ప్రిన్సిపల్స్ . కూన సంతోష్, మున్సిపల్ చైర్మన్ వనిత, వైస్ చైర్మన్ షఫీ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, సిడిసి చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిద్రు ప్పా రఘు గౌడ్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, పార్టీ అధ్యక్షు లు జార్జ్, సిద్దన్న, బుచ్చి రాములు, మోతి, కంది సర్పంచ్ శ్రీరామ్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రక్త దానం మహాదానం.. తోటి వారికి ప్రాణదానం

**వికారాబాద్ :** మహిళా దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం లో వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి 117 వ సారి స్వచ్ఛంద రక్తదానం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రక్త దానం మహాదానమని తోటి వారికి ప్రాణదానం అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తోటి ప్రాణాలు కాపాడాలని పిలుపు నిచ్చారు.

## గ్రామ కాంగ్రెస్ జెండానే ఎగరాలి. కలిసికట్టుగా పనిచేద్దాం.

**వనపర్తి :** మొదటి వరసలో నిలబెడదాం. గ్రామ అధ్యక్షుడి, బూత్ కన్వీనర్ పాత్ర కీలకంగా ఉంటుంది ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంల. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి . కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన సంస్థ గతంగా బలోపేతం అవ్వాలని, ఇందులో గ్రామ అధ్యక్షులతోపాటు బూత్ కన్వీనర్ల పాత్ర చాలా ప్రధానంగా ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల్లో ఏర్పాటుచేసిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ గారిని బావి భారత ప్రధాని గా చేసింతవరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్విరామంగా శ్రమించాలని అందుకు ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న గ్రామ మండల స్థాయి కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నాయకులుగా పార్టీ తరపున ఏర్పాటు చేసే వివిధ విభాగంలో ఉండే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పార్టీపరమైన ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని వారు సూచించారు. పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా గ్రామ అధ్యక్షులుగా మండలాధ్యక్షులుగా వివిధ ఆర్గనైజేషన్ లో ఉండి పార్టీ కార్యక్రమాల పట్ల మనకెందుకులే అనే ధోరణిని విడనాడాలని, మనకెందుకులే అనుకునే వారెవరు కూడా రాజకీయంగా రాణించలేరని, అలాంటి వారి సహవాసంలో మనం ఉండకూడదన్నారు. నాకేంటి అనే ధోరణి వదిలేసి నేనున్నాగా అంటూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అందరం కలిసి ముందుకెళ్తే గ్రామాల్లో మనకు ఎదురుపడే వారే లేరని ప్రతిపక్షాలన్నింటికీ పాతర వేయవచ్చునని వారన్నారు. గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కోసం పనిచేసే వారికి మొదటి ప్రాధాన్యత మొదటి ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వెనకబడి పోతున్నామని ప్రభుత్వం చేసే పనులను గ్రామంలోని ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత మనకుందని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు ఖిల్లా ఘణపురం మండలం, పెద్దమందడి గ్రామ

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,